WWW.SAKSHYAM.COM
Telangana
సత్యం, సమర్థత, విశ్వసనీయత
సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 16 | సంచిక: 258
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | ఆదివారం 14 సెప్టెంబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

# ప్రత్యేక నిధి కేటాయించాల్సిందే

## మధ్యతరగతి ప్రజల సొంతింటి కల..

## సాకారానికి నిధిని ఏర్పాటు చేయండి: సుప్రీం ధర్మాసనం సూచన

న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (సాక్ష్యం): పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉ ంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మిగతా 3 లో..

## పహల్గాం దాడిని అప్పడే మర్చారా?

### పాక్‌తో మ్యాచ్ ఆడడంపై బాధితుల ఆందోళన

న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (సాక్ష్యం): ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరుగనుంది. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని అంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. చివరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మ్యాచ్ ఆడుతామని బిసిసిఐ ప్రకటించింది. ఈ విషయాన్ని 2 లో

## మావయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

హైదరాబాద్,సెప్టెంబర్13(సాక్ష్యం): మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక 2 లో

## పాడుబడ్డ పాఠశాలలో మత్తుపదార్థాల తయారీ

### దాడిచేసి పట్టుకున్న ఈగిల్ టీమ్

హైదరాబాద్,సెప్టెంబర్13(సాక్ష్యం): మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు- చేసిన ఈగల్ టీమ్ మరో భారీ మత్తు పదార్థాల రాకెట్ గుట్టును రట్టు చేసింది. 2 లో

## యూరియా కోసం రైతుల పోరాటం

### బీబీపేటలో పోలీస్ స్టేషన్‌లో టోకెన్ల పంపిణీ

కామారెడ్డి,సెప్టెంబరు13 (సాక్ష్యం): కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట శనివారం యూరియా కోసం రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వందల మంది రైతులు ఒకేసారి పంపిణీ కేంద్రానికి వచ్చారు. వారిని పోలీసులు అదుపు చేయలేకపోయారు. ఒక దశలో పోలీసులపైనా అన్నదాతలు 2 లో



# దేశానికి మణిహారం మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి: మోడీ
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు
- దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం
- యువత ఇందులో భాగస్వామ్యం కావాలి
- మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

ఇంఫాల్,సెప్టెంబరు13 (సాక్ష్యం): మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా మిగతా 2 లో..

## జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

- క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట
- కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
- 22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల
- భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని

న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (సాక్ష్యం): తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. మిగతా 2 లో..

# 904 టీఎంసీలు రావాల్సిందే

## కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

### తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే

### కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి

### న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబరు13 (సాక్ష్యం): కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది మిగతా 2 లో..

## 71శాతం రావాల్సిందే

- కృష్ణా జలాల వాటాలో రాజీలేదు
- రాష్ట్రానికి రావాల్సిన 71శాతం రాబడతాం
- ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,సెప్టెంబర్13(సాక్ష్యం): కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉ న్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాలా నష్టపోయామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు-, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మిగతా 2 లో..

# కొండా సురేఖ, నాయిని మధ్య మళ్లీ విభేదాలు

## ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు

వరంగల్,సెప్టెంబర్13(సాక్ష్యం): వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విభేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి. భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ- విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వకుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడుతున్నారు.

కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు.

తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.





## కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

### కుంటలో పడి తల్లీ, ముగ్గురు పిల్లల దుర్మరణం

కొమురంభీం,సెప్టెంబర్13(సాక్ష్యం): వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటిగుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35), మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరీ(9), అదే శశిక(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న మిగతా 3 లో..

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

### బిజెపి అద్యక్షుడు రామ్ డిమాండ్

హైదరాబాద్,సెప్టెంబరు13 (సాక్ష్యం): యుపిఎస్‌సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో మిగతా 3 లో..

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- 2లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్
- అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు?
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట,సెప్టెంబరు13 (సాక్ష్యం): గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మిగతా 3 లో..

## నగరంలో పలుచోట్ల వర్షం

హైదరాబాద్,సెప్టెంబరు13 (సాక్ష్యం): హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరింది. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైం కావడంతో వాహనదారుల ఇక్కట్లు- పడుతున్నారు. రాగల రెండు గంటల్లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ హెచ్చరించింది. మిగతా 3 లో..



# సంపాదకీయం

## విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్టాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్దం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

# 904 టీఎంసీలు రావాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ??ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు- నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు- పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు- మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరపున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు-, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశర చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

## జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

మొదటిపేజీ తరువాయి..

వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపూర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పూర్ చేరుకుంటారు.

# దేశానికి మణిహారం మణిపూర్



మొదటిపేజీ తరువాయి..

పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపూర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపూర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపూర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపూర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస



చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపూర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పూర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది. దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోదీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

## 71శాతం రావాల్సిందే

మొదటిపేజీ తరువాయి..



ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 811 టీ-ఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. -ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని -ట్రైబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీ-ఎంసీల నీటిని అందుబాటు-లో ఉంచడంతో పాటు- ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా -ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీ-ఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా -ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

## యూరియా కోసం రైతుల పోరాటం

మొదటిపేజీ తరువాయి..

ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. పోలీసుల సమక్షంలో టోకెన్లు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ వద్ద 930 యూరియా బస్తాలను రైతులకు అందించారు. పోలీస్ స్టేషన్ వద్ద టోకెన్లు తీసుకునే సమయంలో మల్కాపూర్‌కు చెందిన రైతు అంబల్ల చిన్నరేకయ్య ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆందోళన నెలకొంది. ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఆయన కోలుకున్నట్లు- స్థానికులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రప్పించి టోకెన్లు ఇవ్వడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తాము పోలీస్ స్టేషన్‌కు రప్పించామని పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంటలోని రైతు వేదిక వద్ద వర్షంలో సైతం అన్నదాతలు బారులు తీరారు. చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. తిండీతిప్పలు మాని యూరియా కోసం వస్తే.. ఒకే బస్తా ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## పహల్గాం దాడిని అప్పడే మర్చారా?

మొదటిపేజీ తరువాయి..

ఐసిసితో పాటు-, ఎసిసి కూడా అంగీకరించాయి. అయితే పహల్గాం దాడి బాధితురాలు ఐషాన్య ద్వివేది ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు క్రికెటర్లకు ఈ మ్యాచ్ ఆడటం ఇష్టం లేదని.. కానీ బిసిసిఐ వాళ్లపై ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యానించారు. అసలు మ్యాచ్‌కి బిసిసిఐ ఒప్పుకోకుండా ఉండాల్సిందని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను బిసిసిఐ విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబసభ్యుల ఆవేదన అప్పుడే మర్చిపోయారా? అని స్పాన్సర్లు, క్రికెటర్లను ప్రశ్నించారు. ఈ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మళ్లీ ఆ దేశం ఉగ్రవాదులకు పోషించడానకే ఉపయోగిస్తుందని మండిపడ్డారు. మనపై దాడి మనమే వాళ్లను ప్రోత్సాహించినట్లు- అవుతుందని అన్నారు. దేశ ప్రజలంతా కలసి మ్యాచ్‌ను వీక్షించకుండా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

## మావయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి..

మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్



బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు- సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు- మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్‌ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ- సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

## పాడుబడ్డ పాఠశాలలో మత్తుపదార్థాల తయారీ

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై దాడి చేసింది. పాత పాఠశాల భవనంలో ఆల్ప్రాజోలం అనే మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్న ముఠాను ఈగల్ టీమ్ పట్టుకుంది. మత్తు మందు తరలిస్తుండగా.. నలుగురు సభ్యులతో కూడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పాఠశాల నుంచే వీరంతా దందా కొనసాగిస్తు న్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో రూ.కోటి విలువైన 7 కిలోల అల్ప్రాజోలం, అల్ప్రాజోలం తయారు చేసే యంత్రాలు, ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు- రూ.20 లక్షల నగదు, కల్లులో కలిపే పౌడర్‌ని కూడా సీజ్ చేశారు.

## మణిపూర్‌లో ఇప్పుడా పర్యటించేది

### మోడీ పర్యటనపై ప్రియాంక పెదవివిరుపు

వయనాడ్,సెప్టెంబరు13 (సాక్ష్యం): జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపూర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్ట కరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు.ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది.

### భారతీయులందరినీ ఏకం చేసేది ఐక్యత పెంచేది

# హిందీ భాష

## రాజ భాష హిందీకి రాజభోగ్యం
## నేడు సెప్టెంబర్ 14 హిందీ భాషా దినోత్సవం

**ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాష "మండలిన్" తర్వాతి స్థానం హిందీదే. మనదేశంలో హిందీ భాషది మొదటి స్థానమే. దేశంలో ఎక్కువ రాష్ట్రాలలో ప్రజలు మాట్లాడే భాష హిందీనే కావడం గమనార్హం. హిందీ జాతీయ భాషతో పాటు అధికారిక భాషగా గుర్తించబడింది. రాజభాషగా గుర్తింపు పొందిన హిందీ భాషతో అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉ ఒడడంతో ప్రస్తుతం యువత నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. రాజ్యాంగం గుర్తించిన భాషలలో హిందీకి స్థానం దక్కడం ఈ భాషా ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. హిందీ జాతీయ అంతర్జాతీయ భాషగా గుర్తింపు పొందింది. ప్రపంచ దేశాలలో 180 విశ్వవిద్యాలయాలలో హిందీ భాష పై అధ్యయనం పరిశోధనలు జరుగుతున్నాయి.**

**సెప్టెంబర్ 14 జాతీయ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**




పాలకుర్తి,సెప్టెంబర్13(సాక్ష్యం): భారతీయులందరినీ ఏకం చేసేది ఐక్యత




పెంచేది జాతీయ భాష హిందీ. సెప్టెంబర్ 14 హిందీ భాష దినోత్సవం, హిందీ భాషా ప్రాముఖ్యత ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాషలలో హిందీ ద్వితీయ స్థానంలో ఉండగా సాహిత్యంలో తృతీయ స్థానంలో ఉ ంది. ప్రపంచంలో అతి ముఖ్యమైన 16 భాషల్లో 8వ స్థానం హిందీది. హిందీ భాషను నేర్పించేందుకు అమెరికాలో 114 కేంద్రాలు పనిచేస్తున్నాయి, రష్యాలో ఏడు కేంద్రాలు ఉన్నాయి, మన దేశంలో ఎనిమిది రాష్ట్రాల్లో అధికారిక భాషగా హిందీ భాష కొనసాగుతుంది.

**భాషా దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు:**
1949లో రాజ్యాంగ కమిటీ ప్రకటించింది. సెప్టెంబర్ 14న జాతీయ హిందీ దినోత్సవం ప్రకటించారు . అప్పటినుండి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రచారం సాగిస్తున్నారు 1950 జనవరి 26 నుండి హిందీ అధికారిక భాషగా చలామణి అవుతుంది. జాతీయ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నెల రోజులపాటు హిందీ భాషా దినోత్సవం, వారోత్సవాలు, పక్షోత్సవాలు, మాసోత్సవాలు నిర్వహిస్తారు. పాఠశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాషాభిమానులు హిందీ భాషా ప్రాముఖ్యతను గురించి వివరిస్తుంటారు. ప్రసారమాధ్యమాలలో హిందీకి సుస్థిర స్థానం ఉంది . యునెస్కో ప్రకారం అత్యధిక సంఖ్యలో అర్థం చేసుకునే భాషగా హిందీ ప్రథమ స్థానంలో ఉంది. అదే జనాభా దృష్ట్యా చూస్తే హిందీ మాట్లాడే వారి సంఖ్య మూడో స్థానంలో ఉంది.

**ప్రసారమాధ్యంలో హిందీకి సుస్థిర స్థానం:**
దేశంలో సంస్కృత భాష సహకారంతో హిందీలో 8 లక్షల శబ్దాలను కొత్తగా ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14న హిందీ దివస్ దేశమంతటా ఘనంగా నిర్వహిస్తుంటారు. కేంద్ర ప్రభుత్వ రంగ ఉ ద్యోగాలలో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో జనరల్ స్టడీస్ లో వచ్చే ప్రశ్నలు ఇంగ్లీష్ తో పాటు హిందీ భాషలో కూడా ఉంటాయి, ఇంగ్లీషులో %శ్రీ%అవగాహన లోపం ఏర్పడితే హిందీని బట్టి అర్థం చేసుకునే వీలు ఈ భాష తెలిసిన వారికి ఉంటుంది. హిందీ కోర్సులను అధ్యయనం చేయడం ద్వారా బోధన రంగంలోనే కాకుండా ఇతర వృత్తిపరమైన రంగాల్లో ఉపాధి పొందవచ్చు. భారత్ సంచార్ నిగాం, జాతీయ బ్యాంకులు న్యాయస్థానాలు జీవిత బీమా చట్టసభల్లో అనువాదకులుగా జర్నలిజం వంటి రంగాల్లో ఉద్యోగాలకు హిందీ భాషా పరిజ్ఞానం ఉ పయోగపడుతుంది.

**-లెనిన్ గూడూరు**

### దేశాన్ని ఏకం చేసేది హిందీ భాష

భారతీయులందరినీ ఏకం చేసి ఐక్యత పెంచేది హిందీ భాష. హిందీ భాష పై ఉన్న ప్రేమ అభిమానంతో హిందీ నేర్చుకుని హిందీ పండిట్ శిక్షణ తీసుకున్నాను. హిందీ భాష నేర్చుకోవడంతో ఇంగ్లీష్ మరియు ఇతర భారతీయ భాషలు మరాఠీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ నేర్చుకోవడం సులభం అయింది. ఇతర భాషల సాహత్యాన్ని, కథలను, కథనాలను తెలుగులోకి, తెలుగులో పురస్కారాలు సాధించిన కొన్ని పుస్తకాలను ఇతర భాషల్లోకి అనువాదం చేయగలుగుతున్నాను. హిందీ భాష వికాస సమితి ఏర్పాటు చేసి భాషా ప్రాముఖ్యత పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాను. దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు హిందీ భాషలో ఉన్నత విద్యను అందిస్తున్నాను. పాఠశాలల్లో హిందీ పండిట్ లో కొరత



వరన విద్యార్థులు హిందీ పై పట్టు సాదించలేకపోతున్నారు.

**గూడూరు లెనిన్**
**ఎం.ఎ హెచ్ పిటీ**
**హిందీ భాష వికాస సమితి**
**వ్యవస్థాపక అధ్యక్షులు**
**పాలకుర్తి**

#### హిందీ పండిట్ శిక్షణ కళాశాలలకు అనుమతులు ఇవ్వాలి

దేశభాష అయినటువంటి హిందీ భాష అవసరం ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలలోని యూనివర్సిటీలు గుర్తించి హిందీ భాషను నేర్పించడం కోసం ప్రత్యేక సిలబస్ లు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. మనదేశంలో హిందీ భాష పరిస్థితిని కొన్ని రాష్ట్రాలు కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయి ఇది బాధాకరమైన విషయం, ఆలోచించే విషయం కూడా మన తెలంగాణలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత హిందీ పండిట్ కళాశాలల అనుమతులు రద్దు చేసింది. 2014- 2015 సంవత్సరం తర్వాత లాంగ్వేజ్ పండిట్ సెట్ నిర్వహించలేదు. ఈ కారణంగా హిందీ భాషను నేర్చుకోవాలని అనుకునే వారు, ఉ పాధ్యాయ శిక్షణకు అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులు భాషాభిమానులు వేల సంఖ్యలో నష్టపోయారు, నష్టపోతున్నారు.



తెలంగాణ ప్రభుత్వం హిందీ భాష పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుకుంటున్నాం.

**నూర్జహాన్ జి,**
**హిందీ పండిట్ కాలేజీ పూర్వ ప్రిన్సిపల్, పిజీటి ఖమ్మం**

#### హిందీ భాష భారత దేశ జాతీయ భాషగా గుర్తింపు పొందింది

హిందీ భాషను భారతదేశంలో తెలిసిన ప్రజలు చాలామంది ఉన్నారు. హిందీ భాష మన దేశ స్వాతంత్రోద్యమంలో ఎంతగానో ఉపయోగపడింది హిందీ భాష భారత దేశ ప్రజలని జోడించచే భాషే కానీ విభజన చేసేది కాదు, దేశంలో ప్రజలను ఏక త్రాటిలో నడిపించే భాష హిందీ భాష. ఈరోజు భారతదేశ ప్రజలకి హిందీ భాషా ద్వారా జీవనోపాధి కలుగుతుంది. మీడియా, బ్యాంక్ , ఫిల్మ్ ఆది వివిధ రంగాలలో దీనికున్నటువంటి డిమాండ్ చాలా పెరిగింది. హిందీ భాష లిపి దేవనాగరి ఇందులో ఏదైతే రాయడం జరుగుతుందో అదే చదవడం జరుగుతుంది. హిందీ భాష ద్వారా భిన్నత్వంలో ఏకత్వమని రూపం కనిపిస్తుంది. అందరికీ హిందీ భాష దినోత్సవ శు




భాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**మహమ్మద్ హమీద్**
**హిందీ ఉపాధ్యాయులు**
**కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్**
**పాలకుర్తి**

#### భారత జాతీయోద్యమంలో అఖిలభారతాన్ని జాగృతం చేసింది హిందీ భాష

భారత దేశాన్ని ఏకతాటిపై నడిపేందుకు గాంధీజీ స్ఫూర్తితో ఆనాడు హిందీ భాష దోహదపడింది. 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం ఎనిమిదవ షెడ్యూల్లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మనం ఈరోజున హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం. హిందీ భాష పై మక్కువతో నేను హిందీ పండిట్ ఉపాధ్యాయ శిక్షణతో పాటు పీజీ పూర్తి చేసి 2008 లో సంవత్సరం డిఎస్సీ లో జిల్లా మొదటి ర్యాంకు సాధించి హిందీ స్కూల్ అసిస్టెంట్ గా ఉ ద్యోగం పొందాను. హిందీ భాష ప్రాముఖ్యత ఎన్నటికీ తగ్గదు. రానున్న రోజుల్లో హిందీ భాష దే






పై చేయి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు చాలా ఉన్నాయి.

**ఎండీ మెహరున్నిసా బేగం**
**హిందీ ఉపాధ్యాయురాలు**
**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తి**

#### హిందీ భాష చాలా సులభమైనది సరళమైనది

హిందీ భాష చాలా సులభమైనది సరళమైనది హిందీ భాష దేశ ప్రజల గుండెచప్పుడు. హిందీ కి దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఉంది. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే హిందీ భాష పై పట్టు సాధించాలి.

**ఎండీ యాకూబీ**
**పూర్వ హిందీ ఉపాధ్యాయురాలు జూనియర్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడకండ్ల**

#### హిందీ భాష అంటే ఇష్టం

హిందీ భాష పై ఇష్టంతో హెచ్ పి టి పూర్తి చేశాను. అనంతరం ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా కొనసాగుతున్నాను. హిందీ భాష ప్రచార ప్రసారాలలో ముందుండి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాను.

**పి. రామ్మోహనాచారి**
**హిందీ పండిట్**
**ప్రగతి విద్యా నిలయం పాలకుర్తి**

## నగరంలో పలుచోట్ల వర్షం

మొదటిపేజీ తరువాయి..

నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, రసూల్‌పుర, సోమాజిగూడ, మల్కాజ్‌గిరి, కంటోన్మెంట్, తిరుమలగిరి, అల్వాల్‌లో వర్షం కురుస్తోంది. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు నగరవాసులు అప్రమత్తంగా ఉ ఒడాలంటూ.. జీహెచ్‌ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. కాగా, జీహెచ్‌ఎంసీ, హైడ్రా మాన్సూన్ బృందాలు సహాయక చర్యలకు సిద్ధం అవుతున్నాయి. నగరంలో ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది.

## కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మొర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

మొదటిపేజీ తరువాయి..

మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉ ద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉ ద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ- ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉ ద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉ ద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగ నోటిఫికేషన్ వేసింది కేసీఆర్.. పరీక్ష నిర్వహించింది కేసీఆర్.. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్.. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా ఒక అంశాన్ని బట్టి జాబ్ క్యాలెండర్ అని పారిపోయారు. జాబ్ క్యాలెండర్ కాదు అది జాబ్ లెస్ క్యాలెండర్.. ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించారు.. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని. ఏమైంది.? ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసింది. మీ పక్షాన మేము పోరాటం చేసి అసెంబ్లీలో ప్రశ్నిస్తాము. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హరీశ్ అన్నారు. వెటర్నరీ కాలేజ్ ని సిద్దిపేటలో పెడితే రేవంత్ రెడ్డి కొడంగల్ కి తరలించారు. సిద్దిపేటకు అన్యాయం చేశారు. వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టించాము. 90శాతం పని పూర్తయింది. ఆ చిన్న పనిని కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రభుత్వం పాజిటివ్ డైరెక్షన్ కంటే నెగటివ్ డైరెక్షన్ లో ఎక్కువ వెళ్తుందని హరీశ్ పేర్కొన్నారు. మరిన్ని జాబ్ మేళాలు మీకోసం ఏర్పాటు- చేస్తామని యువతకు భరోసా కల్పించారు. మొన్న నేను లండన్ కి వెళ్ళినప్పుడు కూడా మన ఐటీ- టవర్లో కంపెనీలు ఏర్పాటు- చేయాలని అక్కడ ఉన్న తెలంగాణ బిడ్డలను కోరడం జరిగింది. ఈసారి ఎంతమందికి అవకాశం వస్తే అంతమంది ఉ ద్యోగాల్లో చేరాలని కోరుతున్నాను. దాదాపు 30 కంపెనీలు మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇక్కడికి వచ్చాయి. మీ ఆలోచన సిద్దిపేట నుండి హైదరాబాద్‌కి పరిమితం కావద్దు. ముంబై కో, ఢిల్లీ అక్కడి నుండి ప్రపంచవైపుకు సాగాలి. ఇతర దేశాల్లో మన దగ్గర నుంచి వెళ్లిన పిల్లలు చదువుతూ చిన్న ఉ ద్యోగం అయినా చేస్తూ వారి కలలను సహకారం చేసుకుంటారు. ఇక్కడ మనమూ ఈ జాబ్ చేయాలా అంటే చిన్న ఉద్యోగం చేయాలనే అనుకుంటాం కానీ అక్కడ ఉద్యోగం చేయడమే గౌరవంగా భావించి చిన్నదైనా, పెద్దదైన చేస్తూ వారి లక్ష్యాన్ని సాధిస్తారు. మీరు కూడా మొదటి అడుగు వేయండి. పోటీ- ప్రపంచంతో పోటీ-పడి జీవితంలో మిమ్మల్ని మీరు సాధించండని హరీశ్ యువతకు హరీశ్ మార్గదర్శనం చేశారు.

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

మొదటిపేజీ తరువాయి..

స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము



అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉ ద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రత్యేక నిధి కేటాయించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, - ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి- టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు- చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

## ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

హైదరాబాద్,సెప్టెంబరు13 (సాక్ష్యం): ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీ-మ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎ-కై- ÷-సజ్‌శాఖ పట్టు-కున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్‌ను పట్టు-కున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించు కోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు- సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్‌ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు.

**బహిరంగ ప్రకటన**

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీమతి జి. చిట్టి, భర్త: మహేష్, రంగారెడ్డి జిల్లాలోని, శంషాబాద్ మండలంలోని, ఉట్పల్లి గ్రామంలో ఉన్న సర్వే నెం. 49/ఈలో గల ఖాళీ స్థలం యొక్క విస్తీర్ణం 121 చదరపు గజాలు,** మరియు దీని యొక్క **సరిహద్దులు: తూర్పున:** వీరేశం యొక్క భూమి, **పడమర:** తులసి రోవా భూమి, **ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణంలో:** రోడ్డు, కలదానిపై **ఋణం పొందుటకు,** అత్తాపూర్‌కు చెందిన దరఖాస్తును కలిగిన దానిని హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో, లింక్ డాక్యుమెంట్ అనగా (1) 01.07.2007 తేదీతో కలిగిన రెక్టిఫికేసన్ డీడ్, డాక్యుమెంట్ నెం. 3324/2017 (చేసినవారు: శ్రీ కె. రాజ అలియాస్ కె. రాజు యాదవ్, మరియు తీసుకున్నవారు: శ్రీ ఓ. వెంకట్ రామ్‌రెడ్డి), రిజిస్టర్డ్ ఆఫీస్ శంషాబాద్‌లో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నది. విచారణలో ఒరిజినల్ కలిపించుట లేదని తెలియవచ్చినది. ఇట్టి డాక్యుమెంట్ అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/ వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించ బడియున్నారు. ఎవరైన వ్యక్తి/ వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించిననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.
సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 దినముల లోపుగా దిగువ సంతకం దారుకు తెలియ చేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
**హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**ఇంటి నం. 11-13-194/1/4,**
**ప్లాట్ నం. 5, రోడ్ నం. 3,**
**గ్రీన్స్ హిల్స్ కాలనీ, కొత్తపేట,**
**రంగారెడ్డి జిల్లా - 500 035.**
**ఫోన్ నం. 6301426732**



# ఎండ నుంచి చర్మాన్ని కాపాడతాయి

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు.

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు. అందులో ఉండే కొన్ని రకాల పోషకాలు, సమ్మేళనాలే చర్మంపై ఎండ పడినప్పుడు కందిపోకుండా కాపాడతాయట. మరి ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా..?

ఈ పండ్లు..

ఎండ కారణంగా చర్మం కందిపోకుండా ఉండడానికి పండ్లు ఎంతగానో సహకరిస్తాయి. ముఖ్యంగా దానిమ్మ, స్ట్రాబెర్రీ, జామ.. వంటి పండ్లలో ఉండే పోషకాలు ఇందుకు బాగా దోహదం చేస్తాయి. దానిమ్మలో పుష్కలంగా లభించే ఎల్లాజిక్ ఆమ్లం సూర్యరశ్మి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు మేనుపై పడకుండా అడ్డుకుంటుంది. అలాగే చర్మంలో కొత్త కణాలను ఉత్పత్తి చేసి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇక స్ట్రాబెర్రీలో అధికంగా లభించే విటమిన్ సి కూడా ఈ సమస్య దరిచేరకుండా కాపాడుతుంది. అలాగే బ్లూబెర్రీ, రాస్బెర్రీ.. వంటివి కూడా ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంలో సమర్థంగా పనిచేస్తాయి. ప్రస్తుతం ఏ కాలంలోనైనా విరివిగా లభించే జామ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంతో పాటు చర్మ క్యాన్సర్, ఇతర మేని సంబంధిత సమస్యలు రాకుండా సంరక్షిస్తాయి. వీటితో పాటు పుచ్చకాయ, కివీ, యాపిల్.. వంటి పండ్లూ చర్మానికి ఎండ నుంచి రక్షణ కల్పిస్తాయి.

గ్రీన్ టీ తాగుతున్నారా?

గ్రీన్ టీ.. అధిక బరువు సమస్యతో బాధపడేవారు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేవారు ఈ టీ తాగుతుంటారు. ఇందులో ఉండే పోషకాలు ఆరోగ్యం, ఫిట్నెస్పరంగా దోహదం చేయడం మాత్రమే కాదు.. ఎండ నుంచి చర్మానికి తగిన రక్షణ సైతం కల్పిస్తాయి. ముఖ్యంగా ఇందులో ఉండే ట్యానికామ్లం, ఇతర సమ్మేళనాలు ఎండ కారణంగా చర్మం కందిపోకుండా కాపాడతాయి. కాబట్టి గ్రీన్ టీ తాగే వారిలో సన్బర్న్ సమస్య చాలా తక్కువగా ఉంటుందంటున్నారు శాస్త్రవేత్తలు.

టొమాటోతో టాటా..

మార్చితో మొదలయ్యే ఎండలు దాదాపు జూన్ వరకూ కొనసాగుతాయి. ఈ మూడునాలుగు నెలల పాటు చర్మాన్ని ఎండ నుంచి సంరక్షించుకోవాలంటే కొద్దిగా ఆలివ్ నూనెలో పావు కప్పు టొమాటో పేస్టు కలుపుకొని రోజూ తీసుకోవడం వల్ల ఎండ వల్ల చర్మం కందిపోకుండా జాగ్రత్తపడచ్చు. ఎందుకంటే టొమాటోలో ఎక్కువగా లభించే లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి అధిక సమయం రక్షణ కల్పిస్తుంది. అంతేకాదు.. ఈ రెండు పదార్థాలూ ఆరోగ్యానికీ ఎంతో మంచివి.

ఆలూతో..

బంగాళాదుంప.. దీంతో చేసిన వంటకాలంటే చాలామందికి ఇష్టం. అయితే ఇది సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడడంలో బాగా సహకరిస్తుంది. ఇది మేనిమెరుపుకీ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే పిండి పదార్థాలు ఎండ వల్ల చర్మం కందిపోకుండా రక్షిస్తాయి. ఈ క్రమంలో బంగాళాదుంపను మెత్తగా చేసుకొని చర్మంపై ఎండ తగిలే ప్రదేశంలో రాస్తే సరి..!

## పోషకాల ఖర్జూరాలు.. అందుకే ఎంతో మేలు!

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

పొటాషియం ఎక్కువగా లభించే ఖర్జూరాలు తినడం వల్ల గుండె కొట్టుకునే రేటు, రక్తపోటు అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చు.

ఖర్జూరం పండ్లలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, విటమిన్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం.

ఖర్జూరాల్లో కొలెస్ట్రాల్, క్యాలరీలు తక్కువగా.. ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగి.. బరువు అదుపులో ఉంచుకోవచ్చు.

ఖర్జూరం పండ్లలో యాంటీఆక్సిడెంట్ల రూపంలో ఉండే విటమిన్ 'ఎ' కంటికి చాలా మంచిది. ఈ పండు వల్ల రేచీకటి, ఇతర కంటి సమస్యలు కూడా దూరమవుతాయి.

క్యాల్షియం, మెగ్నీషియం, కాపర్.. వంటి ఖనిజాలు ఈ పండులో అధికంగా లభిస్తాయి. క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా ఉంచడానికి.. కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి.. మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

ఖర్జూరాలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు.. బాగా సన్నగా ఉండి బరువు పెరగాలనుకునే వారికీ మంచి ఫలితాన్నిస్తాయి.

ఖర్జూరం పండు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. అందుకే రంజాన్ ఉపవాస దీక్షల సమయంలో ఈ పండుని ఆహారంగా తీసుకుంటారు.

మలబద్ధకంతో బాధపడేవారు కొన్ని ఖర్జూరాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున వాటిని తిని, ఆ నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది.

ఖర్జూరంలో ఉండే వివిధ పోషకాలు శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి.

ఖర్జూరాల్లో ఉండే విటమిన్ 'బి6' వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఖర్జూరాలు తమ వంతు పాత్ర పోషిస్తాయి.

మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రం సరిగ్గా రాకపోవడం.. మొదలైన సమస్యలతో బాధపడేవారు ఖర్జూరం తినడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# సన్ఫ్లవర్ గింజలతో.. కొత్త మెరుపు!



చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.

### చర్మం శుభ్రపడటానికి..

సన్ఫ్లవర్ గింజలతో తయారుచేసిన స్క్రబ్ ఉపయోగించడం ద్వారా చర్మం, చర్మరంధ్రాలు శుభ్రపడి కొత్త కళ సంతరించుకొంటుంది. ఈ ఫలితాన్ని పొందడానికి.. అరకప్పు పొద్దుతిరుగుడు గింజలను తీసుకొని మిక్సీలో వేసి పొడిలా తయారుచేసుకోవాలి. దీనికి కొద్దిగా నీరు కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకొని గాజు సీసాలో వేసి ఫ్రిజ్లో భద్రపరుచుకోవాలి. ఈ మిశ్రమంతో రోజూ ముఖాన్ని, మెడను రుద్దుకొంటూ ఉంటే.. చర్మం శుభ్రపడటంతో పాటు తగిన పోషణ అంది ఆరోగ్యంగా తయారవుతుంది.

### పొడిబారిన చర్మానికి..

పొద్దుతిరుగుడు గింజలను రెండు నుంచి మూడు గంటల పాటు ఎండలో ఉంచాలి. ఆ తర్వాత వాటిని మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు మరీ మెత్తగా కాకుండా.. కాస్త గరుకుగా ఉండేలా చూసుకోవాలి. దీన్ని గాజు సీసాలో భద్రపరుచుకోవాలి. ఇలా తయారుచేసిన పొడిని టీస్పూన్ పరిమాణంలో తీసుకొని.. దీనికి మరో టీస్పూన్ వెన్న తొలగించని పాలు, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావుగంట నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఈ ప్యాక్ ముఖంపై పేరుకొన్న మురికిని తొలగిస్తుంది. చర్మానికి తేమనందించి పొడి చర్మం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అలాగే చర్మఛాయ సైతం మెరుగుపడుతుంది. ఈ ప్యాక్ని వారానికోసారి వేసుకోవడం ద్వారా చక్కటి ఫలితం కనిపిస్తుంది.

### మిశ్రమ చర్మతత్వం ఉంటే..

మిశ్రమ చర్మతత్వం కలిగిన వారికి చర్మంపై ప్యాచెస్ మాదిరిగా అక్కడక్కడా పొడిగా కనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి వారికి పొద్దుతిరుగుడు గింజలతో తయారుచేసిన ఫేస్ప్యాక్ చక్కగా నప్పుతుంది. దీనికోసం పై పద్ధతిలో తయారుచేసి పెట్టుకొన్న సన్ఫ్లవర్ గింజల పొడిని టీస్పూన్ తీసుకోవాలి.

దీనికి కొద్దిగా గంధం పొడి, రోజ్వాటర్ కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత తడివస్త్రంతో ముఖం తుడుచుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై డ్రై ప్యాచెస్ పోవడంతో పాటు.. చర్మం సైతం అందంగా కనిపిస్తుంది.

# కిడ్డీపూల్.. ఇలా శుభ్రం చేయాలట!



స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్స్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు.స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్స్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయని చెబుతున్నారు.

పూల్ని శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లల విసర్జితాల వల్ల కిడ్డీపూల్ అపరిశుభ్రంగా తయారవుతుంది. కాబట్టి పూల్ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

బ్లీచ్తో..

కిడ్డీపూల్ని బ్లీచ్, బోరాక్స్తో శుభ్రం చేయచ్చు. బ్లీచ్ దుస్తులపై పడే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్రూమ్స్, కిచెన్ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీపూల్లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే దీనికి క్లోరిన్ కూడా కలపచ్చు.

ప్రతివారం కిడ్డీపూల్ని శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీ పూల్స్ అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్టర్ని ఏర్పాటు చేయచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. ఈ క్రమంలో పూల్ సరఫరా చేసే కంపెనీ సూచనలు పాటిస్తే మంచిది.

పిల్లలు పూల్లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం.

స్విమ్మింగ్కు ముందు పూల్ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.

ఒకవేళ నీరు మురికిగా ఉంటే.. ఆ నీటిని పారబోసి, పూల్ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి.



# లక్షల జీతం వద్దనుకుని.. చీరల వ్యాపారం ప్రారంభించి..!



సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు..

చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్షీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది.సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు.. చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్షీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది. కొన్నాళ్లు ఎంతో ఉత్సాహంగా విధుల్లో కొనసాగింది. అయితే ఒకానొక సమయంలో తన ఉద్యోగంలో అసంతృప్తికి లోనైన ఆమె.. తన అంతిమ లక్ష్యం ఉద్యోగం కాదు, వ్యాపారమన్న విషయాన్ని గ్రహించింది. నెల తిరిగేసరికి లక్షలు కురిపించే ఉద్యోగాన్ని వదిలేస్తానంటే అందరూ వారించారు. అయినా వాళ్ల మాటలు పట్టించుకోకుండా వ్యాపారంలోకొచ్చి పలు సవాళ్లూ ఎదుర్కొందామె. అయినా స్వీయ నమ్మకమే తన వ్యాపారాన్ని నిలబెట్టిందంటోన్న రాధిక.. తన వ్యాపార ప్రయాణాన్ని ఓ షార్ట్ వీడియో రూపంలో ఇటీవలే ఇన్స్టాలో పంచుకుంది. ప్రస్తుతం అది వైరలవుతోంది.

### ఐఐటీల్లో చదవాలని..!

గురుగ్రామ్కు చెందిన రాధికది మధ్యతరగతి కుటుంబం. చిన్నతనం నుంచి చదువు, ఇతర వ్యాపకాల్లో చురుగ్గా ఉండే ఆమె.. స్కూలింగ్లోనే ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్లో చక్కటి ప్రతిభ కనబరిచిన ఆమె.. ఐఐటీరూర్కీలో 'బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్' పూర్తిచేసింది. ఇందులో టాప్2 ర్యాంకు సాధించిన రాధిక.. ఆపై 'ఐఐఎంఅహ్మదాబాద్'లో ఎంబీఏ చదివింది. తాను కోరుకున్నట్లుగానే మాస్టర్స్ చదివే క్రమంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్లోనే ప్రముఖ సంస్థలో ఉద్యోగం సంపాదించిందామె. మంచి ఉద్యోగం, లక్షల్లో జీతం.. ఇలా చిన్న వయసులోనే తన లక్ష్యాన్ని చేరుకోవడంతో ఆమె సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఇదే ఉత్సాహంతో ఉద్యోగంలో చేరింది రాధిక.

### 'వ్యాపారమా? వద్ద'న్నారు!

'తానొకటి తలిస్తే.. దైవం మరొకటి తలచినట్లు..' నచ్చిన ఉద్యోగంలోనే చేరినా, లక్షల కొద్దీ జీతం అందుకుంటున్నా.. రోజులు గడిచే కొద్దీ ఉద్యోగంపై ఆసక్తిని క్రమంగా కోల్పోయింది రాధిక. దాంతో తన అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించిందామె. అయితే నిత్యం సవాళ్లను ఎదుర్కోవడానికి ఇష్టపడే ఆమె.. సవాళ్లతో కూడిన వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాలనుకుంది.'నచ్చిన ఉద్యోగంలో చేరాక కొన్నాళ్లు ఉత్సాహంగానే అనిపించింది. కానీ తర్వాత్తర్వాత నా అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించా. ఏదో తెలియని అసంతృప్తి వెంటాడేది. అయితే నేనో పెద్ద శారీ లవర్ని. ఈ ఇష్టాన్నే వ్యాపారంగా ఎందుకు మలచుకోకూడదు? అని ఆలోచించా. ఈ క్రమంలోనే ఉద్యోగం వదిలేసి చీరల వ్యాపారం చేస్తానంటే అటు మా ఇంట్లో వాళ్లు, ఇటు స్నేహితులు ఎవరూ ఒప్పుకోలేదు. బంగారం లాంటి ఉద్యోగం వదిలేసి చీరలు అమ్ముతావా? అందులో నష్టం వస్తే ఏం చేస్తావ్? అంటూ నిరాశపరచాలని చూశారు. అయినా ధైర్యం చేశా.. అలా 2023లో అనోరాపేరుతో ఓ శారీ బ్రాండ్ని ప్రారంభించా..' అంటూ తన వ్యాపార ప్రయాణం ప్రారంభమైన తీరు గురించి చెబుతోంది రాధిక.

### లైట్వెయిట్ శారీస్.. మా ప్రత్యేకత!

సాధారణంగా వ్యాపారమంటేనే సవాళ్లతో కూడుకున్నది. పైగా నష్టాలొచ్చినా నిలదొక్కుకునే ధైర్యం ఉండాలి. ఈ ధైర్యంతోనే తన శారీ లేబుల్ని ప్రారంభించిన రాధిక మొదట్లో పలు ఒడిదొడుకుల్నీ ఎదుర్కొంది. అయినా అక్కడే ఆగిపోకుండా.. పట్టుదలతో ముందుకు సాగిందామె.'ఎందుకో తెలియదు కానీ.. మహిళలు వ్యాపార రంగంలో రాణించలేరన్న అభిప్రాయమే ఈ సమాజంలో ఎక్కువగా ఉంది. ఇలా ఎదుటివారి మాటలు విన్నప్పుడు మొదట్లో నా శక్తిసామర్థ్యాలపై నాకే సందేహం కలిగింది. అసలు నేను సరైన దారిలోనే వెళ్తున్నానా? నా చీరలు ఈతరం అమ్మాయిలకు/మహిళలకు నచ్చుతాయా? అనిపించేది. అయితే వాళ్ల అభిరుచులేంటో తెలుసుకొని చీరలు రూపొందించడం ప్రారంభించాక.. ఈ అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. క్రమంగా నా బ్రాండ్కు ఆదరణ పెరిగింది. ఈ తరం మహిళలు ఆయా ప్రత్యేక సందర్భాల్లో ధరించేలా విభిన్న చీరలు రూపొందిస్తున్నా. పండగలు, పెళ్లిళ్లు, పెళ్లి వేడుకలు, ఆఫీస్ పార్టీలు, నైట్పార్టీస్.. ఇలా విభిన్న అకేషన్స్ కోసం సంప్రదాయ, మోడ్రన్ శారీస్ డిజైన్ చేస్తున్నాం. అలాగే టై అండ్ డై, హ్యాండ్ ప్రింటెడ్, ఎంబ్రాయిడరీ, ప్రింటెడ్ తరహా చీరలు కూడా మా వద్ద లభిస్తున్నాయి. చీరకట్టుతోనూ ఈ తరం మహిళలకు సౌకర్యాన్ని అందించడమే మా లేబుల్ ప్రత్యేకత! అందుకే మా దగ్గర రూపొందించే లైట్ వెయిట్ శారీస్ని ఎక్కువమంది మహిళలు ఇష్టపడుతున్నారు..' అంటూ తన వ్యాపారం గురించి చెబుతోంది రాధిక. ఎన్ని సవాళ్లు ఎదురైనా నచ్చిన పని చేయడంలో సొంతమయ్యే సంతృప్తి అత్యధిక జీతం అందుకునేటప్పుడూ కలగదని చెబుతోన్న ఈ యంగ్ ఆంత్రప్రెన్యూర్.. తమ అభిరుచులకు తగినట్లుగా కెరీర్ని ఎంచుకున్నప్పుడే రాణించగలం అని చెబుతోంది.

# మట్టి పాత్రలతో ఆరోగ్యానికి మేలు

– బచ్చన్ స్కూల్ ప్రిన్సిపల్ ఎడ్ల హిమబిందురెడ్డి





**చౌటుప్పల్ సెప్టెంబర్ 13 (సాక్ష్యం)** మట్టి పాత్రలలో ఆహారాన్ని భుజిస్తే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని బచ్చన్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఎడ్ల హిమబిందురెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం రత్నానగర్ లోని బచ్చన్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సాంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా శనివారం ప్రాజెక్టు వర్క్ ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు వర్క్ లో భాగంగా కుమ్మరు లు మట్టితో చేసిన పాత్రలు, కుండలు తయారు చేసే విధానాన్ని చూపించారు. మట్టి పాత్రల ఆవశ్యకతను వివరించారు. మట్టి పాత్రలలో ఆహారం తీసుకున్నట్లయితే కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎడ్ల హిమబిందు రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్, స్టీల్ వస్తువులతో పోల్చితే మట్టి పాత్రలో పర్యావరణానికి మేలు చేస్తాయన్నారు. మట్టితో చేసిన పాత్రలు పర్యావరణంతో పాటు, మానవ ఆరోగ్యానికి సైతం లాభదాయకమన్నారు. వాటిలలో భోజనం చేస్తే శరీరానికి పోషకాలు అందడమే కాకుండా, ప్రకృతి సిద్ధమైన రుచి సైతం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మిక సంఘం

# జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

– గొరిగే సోములు



**చౌటుప్పల్ సెప్టెంబర్ 13 (సాక్ష్యం)** యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొరిగె సోములు మాట్లాడుతూ.. అందమైన భవనాల నిర్మాణంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలు, మట్టి పనివారు, రాడ్ బెండింగ్, సెంట్రింగ్, కాంక్రీట్, కార్పెంటర్స్, పెయింటర్స్, ప్లంబర్, టైల్స్, మార్బుల్స్, ఎలక్ట్రిషన్ ల పాత్ర కీలకమన్నారు. నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారిలో అనేక కష్టాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1996భావన నిర్మాణ కార్మిక చట్టం వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కోడ్ ను రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎండి పాషా, గుణమోని రాములు, కలకుంట్ల శివ, శ్రీరాములు, బత్తుల దాసు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బండారు నరసింహ, తొర్పునూరి మల్లేష్, స్వామి, ఉప్మాగుల శ్రీను, అంజిరెడ్డి, పాండు, కనకయ్య, ఐలయ్య, ధర్మారెడ్డి, ధర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### అల్వాల్‌లో ప్రవేట్ పాఠశాల ఉపాధ్యాయుల కోసం

# రాష్ట్రంలోనే తొలిసారిగా ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం

**అల్వాల్ సెప్టెంబర్ 13 (సాక్ష్యం న్యూస్)** మారుతున్న ప్రభుత్వ విద్యా విధానాలకు అనుగుణంగా ప్రైవేటు పాఠశాలలలో సైతం విద్యా బోధన మారవలసిన అవసరం ఉందని అల్వాల్ మండలం విద్యాధికారి మురళీకృష్ణ అన్నారు. అల్వాల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జరిగిన శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారిన పరిస్థితులకు అనుగుణంగా పరీక్ష విధానం, బోధన సామర్థ్యం, జాతీయ విద్య నైపుణ్యం, తదితర అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. రానున్న రోజులలో దేశ కాలమాన పరిస్థితులు అత్యంత వేగంగా మారుతున్న తరుణంలో విద్యార్థులకు సైతం ఆ తరహా నైపుణ్యత అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మండల విద్యాశాఖ. తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేటు స్కూల్స్ మేనేజ్మెంట్స్అసోసియేషన్ అల్వాల్ మండల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు హరినాధరావు. మాధవి రెడ్డి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఘనంగా సాంఘిక

# సంక్షేమ శాఖ వసతి గృహాల తల్లిదండ్రుల సమావేశం

– జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి మాడిశెట్టి నరసింహస్వామి





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (సాక్ష్యం న్యూస్)** సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా పరిధిలో గల మొత్తం (24) వసతి గృహాలలో పేరెంట్స్ కమిటీ (తల్లిదండ్రుల సమావేశము) ఏర్పాటు చేయడము జరిగినది. అన్ని వసతి గృహాలలో తల్లిదండ్రులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని వారి విలువైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది, అట్టి సూచనలు సలహాలు తూచా తప్పకుండా పాటించి భవిష్యత్తులో అన్ని వసతి గృహాలు సజావుగా నడపడానికి ఎంతో తోడ్పడు తున్నవి ఇట్టి వసతి గృహాలలో వసతి గృహ అధికారులు సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొని విజయవంతము చేయనైనది, ఇట్టి పేరెంట్స్ కమిటీ సమావేశాలు జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి ఎం.నరసింహస్వామి,ఎస్సీ బాయ్స్ హాస్టల్ బలపాల, బాలికల హాస్టల్ కురవి , మరిపెడ , లలో స్వయంగా పాల్గొని విజయవంతముగా చేశారు.

# మహిళలు, బాలికల రక్షణ కోసమే షీ టీం

– డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్ – ట్రినిటీ విద్యార్థినీలకు అవగాహన సదస్సు





**చౌటుప్పల్ సెప్టెంబర్ 13 (సాక్ష్యం)** మహిళలు, బాలికల రక్షణ కోసమే షీ టీం ఎల్లవేళలా పనిచేస్తుందని డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వివిఆర్ ఫంక్షన్ హాల్ లో షీ టీం ఆధ్వర్యంలో ట్రినిటీ స్కూల్ విద్యార్థినీలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభు చరణ్ మాట్లాడుతూ.. బాలికలకు రక్షణే ధ్యేయంగా షీ టీం పని చేస్తుందన్నారు. ఎవరైనా ర్యాగింగ్ చేసినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, అసభ్యంగా ప్రవర్తించినా బాలికలు వెంటనే షీ టీంకు సమాచారం ఇవ్వాలని సూచించారు. షీ టీం ఎల్లప్పుడూ బాలికలు, మహిళలకు రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు. బాలికలకు సమాజంలో ఉండే సమస్యలపై అవగాహన కల్పించారు. బాలికలు ధైర్యంగా సమాజంలో మెలగాలని అలాగే విద్యార్థులలో సోషల్ మీడియాలో ఫోటోలతో డీపీలు పెట్టవద్దని తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని వివరించారు. చదువుకునే విద్యార్థులు విద్యార్థి దశలో విద్యను ఒక తపస్సు లాగా చదివి ఉన్నత పౌరులుగా ఎదిగి తమ తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలను పెంపొందించాలని ట్రినిటీ స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల అన్నారు. ఉన్నత పౌరులుగా సమాజానికి సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్ఐ అజయ్ భార్గవ్, ట్రినిటీ స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు, ఉపాధ్యాయులు శివరాణి, శివాని, శ్రీదేవి, అవనిజ, అలివేలు, సౌజన్య, సంధ్యారాణి, ఇందుశ్రీ, వెంకటేష్, నరేష్, బిందు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ చందా ఇవ్వలేదని కుటుంబం బహిష్కరణ

– ఘటనపై మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు



గణేశ్ చందా ఇవ్వలేదని కుటుంబాన్ని బహిష్కరించిన ఘటనపై నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఇన్ పవర్ మెంట్ సోషల్ జస్టిస్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. గణేశ్ ఉత్సవానికి చందా ఇవ్వలేదని ఒక కుటుంబాన్ని సామాజికంగా ఒత్తిడి చేసి, బహిష్కరించడం తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనేనని ఎన్ ఎఫ్ పి ఈ ఎస్ జె తీవ్రంగా ఖండించింది.వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకునే హక్కును గౌరవించాల్సిన సమాజంలో ఇటువంటి వేధింపులు అసహ్యకరమైనవి.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు పై తగిన చర్యలు తీసుకోవాలని కోరింది.

**ప్రధానంగా సూచించిన విషయాలు విషయాలు.**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి వ్యక్తికి జీవించే హక్కు,వ్యక్తిగత స్వేచ్ఛ హామీ ఇవ్వబడిందిబీసామాజిక ఒత్తిడితో లేదా బలవంతంగా చందాలు వసూలు చేయడం ఈ హక్కుకు విరుద్ధం. ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం అభిప్రాయ స్వేచ్ఛకు, ఆర్టికల్ 19(1)(సి) ప్రకారం సంఘంగా ఉండే హక్కుకు భంగం కలిగించేలా ఒత్తిడిని ప్రయోగించడం చట్టవిరుద్ధం.భారత శిక్షాస్మృతి బి ఎన్ ఎస్ లోని సెక్షన్ 351(క్రిమినల్ ఇంటిమిడేషన్%-%బెదిరింపు), ప్రకారం బెదిరింపులు, మానసిక హింసకు శిక్షలున్నాయి.వీటిని ఆధారంగా తీసుకుని బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి.రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చట్టం,1993 ప్రకారం మానవ హక్కుల ఉల్లంఘనపై విచారణ చేసి,బాధితులకు తక్షణ న్యాయం అందించాల్సిన బాధ్యత ఉంది.సామాజికంగా ఒత్తిడి చేయడం, బహిష్కరించడం ద్వారా సమానత్వాన్ని కాపాడాల్సిన రాజ్యాంగ లక్ష్యానికి విఘాతం కలిగింది. అందువల్ల ప్రభుత్వ చర్యలు తప్పనిసరి.

**సిఫార్సులు..**

బి ఎన్ ఎస్ సెక్షన్‌లు 351 ప్రకారం కేసు నమోదు చేసి బాధితులకు రక్షణ కల్పించాలి. ఇటువంటి ఘటనలపై ప్రత్యేకంగా కేసులు నమోదు చేయాలి. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలునిర్వహించి, చట్టపరమైన హక్కులపై ప్రజలకు విద్య ను అందించాలి. బాధితులకు తక్షణంగా పోలీసు రక్షణ కల్పించి, వేధింపులను నిలువరించాలి. బలవంతపు చందాల వసూళ్లపై నియంత్రణ కోసం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కును కాపాడేందుకు, న్యాయసమ్మతమైన చర్యలు చేపట్టాలని నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఏం పవర్ మెంట్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, మానవ హక్కుల కమిషన్‌ను కోరింది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ సహాయాన్ని అందించాల్సిన అవసరం ఉంది. నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్మెంట్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్.

కంచర్ల నిశాంత్ కుమార్ సాగర్.
తెలంగాణ హైకోర్టు అడ్వకేట్.
సెల్ నెంబర్.8099030375.

# సుల్తాన్ చాంద్ పబ్లికేషన్స్ వారి సామాజిక సేవ అభినందనీయం




**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి కి సుల్తాన్ చాంద్ పబ్లికేషన్ ట్రస్ట్ వారు సుమారు రూ.13 లక్షల విలువైన 3300 పుస్తకాలు విరాళంగా ఇవ్వడం జరిగిందని ,ఈ పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.సుల్తాన్ చంద్ బుక్ ట్రస్ట్ వారు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇంత పెద్ద మొత్తంలో విలువైన పుస్తకాలను విరాళంగా అందజేయడం ఎంతో ఆనందకరమని, కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. తమ కళాశాలలో అన్నీ కోర్సులకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా వివిధ పోటీ పరీక్షలకు కావలసిన అన్ని పుస్తకాలను విద్యార్థులకు పూర్తిగా అందుబాటులో ఉంచుతున్నామని, కళాశాలలోని లైబ్రరీ ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తెరిచి ఉంటుందని, ఈ సదవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలోని లైబ్రరీ సకల సదుపాయాలతో అన్నివేళలా విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపినారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ డాక్టర్ హానాక్ ఆర్థర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా ప్రేరణ పొంది, తమ చదువులో ముందుకు సాగి, కనీసం కొంతమంది అయినా సివిల్ సర్వీసెస్, గ్రూప్ పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షల్లో అగ్రస్థానాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపినారు.అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ అనిల్ కుమార్ విద్యార్థులకు పుస్తకాలను అందుబాటులో ఉంచడంలో చూపిన నిబద్ధతను ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఈ పుస్తకాలు కళాశాలకు అందించబడేలా సుల్తాన్ చంద్ పబ్లికేషన్స్‌తో సంప్రదింపులు ప్రారంభించి ముందడుగు వేసిన డాక్టర్ కరుణ కృషిని ప్రిన్సిపల్ ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో జోగిపేట్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఎస్.ఎస్. రత్న ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపి ఈటలను కలిసిన ఆనందబాగ్ రైల్వే స్టేషన్ సాధన సమితి



**మల్కాజిగిరి సెప్టెంబర్ 13 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి ఎం. పి ఈటల రాజేందర్ ని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో ఆనందబాగ్ రైల్వే స్టేషన్ సాధన సమితి సభ్యులు కలవడం జరిగింది. మల్కాజ్గిరి పార్లిమెంట్ పరిధిలో అనేక ఆర్. యూ.బి, ఆర్.ఓ బి పనులను చోరువతో, 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో ముందుకు తీసుకెళ్తున్నందుకు ధన్యవాదాలు తెలియచేసారు.అదే విధంగా ఆనందబాగ్ లో రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు. ఆనందబాగ్ లో ఎం.ఎం.టీ.ఎస్‌స్టేషన్ ప్లాట్ఫారంపనులకు 5 లక్షలు రూపాయలను సమితి కోరిక మేరకు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అదనంగా మరింత సహాయం భవిష్యత్తు లో చెస్తానాని ఎం. పి ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, జెడ్. ఆర్. యు. సి. సభ్యులు నూర్, శాస్త్రీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మనసి కుల్లాసంతో పాటు మంచి ఆరోగ్యం

– పెన్ గన్ సంగారెడ్డి



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాలో క్రీడాలతో మానసి కుల్లాసంతో పాటు మంచి ఆరోగ్యంయువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు ఈ సందర్భంగా ఆయన యువతను ఉత్సాహపరుస్తూ ప్రసంగించారు. రోగాలకు దూరంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడలాడినవారు ఆరోగ్యంగా ఉ ంటారన్నారు ఈరోజు ఆరోగ్యం బాగుంటేనే అన్ని బాగుంటాయన్నారు తన ఆరోగ్యాన్ని వారు కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని శారీర దారుఢ్యం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## విశాఖ స్టీల్‌పై లెఫ్ట్ పార్టీల దుష్ప్రచారం

**మూడు రాజధానుల పేరుతో జగన్ నాటకాలు**
**కూటమి ద్వారా ఎపిలో అభివృద్ధి పరుగులు**
**నేడు విశాకలో సారథ్య సమావేశానికి నడ్డా రాక**
**బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ వెల్లడి**

విశాఖపట్నం,సెప్టెంబర్13(సాక్ష్యం): గత జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడిందని,దీనిని ప్రజలు అప్పుడే ఎలా మరచిపోతారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహారించారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. శనివారం విశాఖపట్నంలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాధవ్ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివృద్ధి చెందుతోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. విశ్వాఖ ప్లాంట్‌కు ఎలాంటి ధోకా లేదన్నారు. అమ్మడం అన్న పరిస్థితి లేకుండా ఆర్థిక సాయంతో కేంద్రం ఆదుకుందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనూ జరుగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని మొదట కోరింది బీజేపీనే. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఏదో జరిగిపోతోందని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో జరుగుతున్న మంచిని ఎందుకు బయటకు చెప్పడం లేదని పీవీఎన్ మాధవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. విశాఖలో సారథ్యం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని... ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. విశాఖలోని రైల్వే మైదాన వేదికలో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. సారథ్యం యాత్ర బహిరంగ సభలో బీజేపీలోని ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామని గుర్తుచేశారు. సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలోని ప్రతి కార్యకర్త పని చేయాలనే విధంగా సారథ్యం యాత్ర చేపట్టామని వెల్లడించారు. సారథ్యం యాత్రలో వైతాలికులను గుర్తించి వారిని స్మరించుకున్నామని తెలిపారు. సారథ్యం యాత్రలో చాయ్ పై చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయి. అక్టోబర్ 2తేదీన ఏపీవ్యాప్తంగా ఖాదీ సంతలను నిర్వహిస్తాం. నెక్స్ట్ జనరేషన్ జీఎస్‌టీ సాహసోపేతమైన నిర్ణయం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అనేక రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటిస్తారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతమైంది. విశాఖలో 'సారథ్యం' బహిరంగ సభను ఆదివారం నిర్వహించనున్నట్లు మాధవ్ తెలిపారు. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో పాటు-.. రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు. విశాఖలోని రైల్వే మైదానం వేదిక ఈ సభ జరగనుంది. 'సారథ్యం' బహిరంగ సభలో విశాఖలోని పార్టీ ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నట్లు- మాధవ్ తెలిపారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చింది. ఈ యాత్రలో చాయ్‌పే చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని మాధవ్ పేర్కొన్నారు.

## పేదల వైద్యం కోసం ప్రభుత్వం కోట్లు వెచ్చింపు

**సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పార్థసారథి**

నూజివీడు,సెప్టెంబరు13 (సాక్ష్యం): పేదల మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, రాష్ట్రంలో 5కోట్ల ప్రజలకు ఎన్. టి. ఆర్ వైద్యసేవ ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అని మంత్రి పార్థసారథి తెలిపారు. అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో చాట్రాయి మండలంలో 17మంది కుటుంబాలకు గాను సుమారు,రూ,6.99.041లక్షలు, ఆగిరిపల్లి మండలంలో 6గురి కుటు-ంబాలకు రూ,1.95.152లక్షల, ముసునూరు మండలంలో 7గురి కుటు-ంబాలకు రూ,3.15.132లక్షల, నూజివీడు మండలంలో 6గురి కుటుంబాలకు గాను,రూ,3.97.473లక్షల నూజివీడు పట్టణానికి చెందిన 8మంది కుటు-ంబాలకు గాను రూ.5.28.678లక్షల ఇతర ప్రాంతాలకు చెందిన 8మంది రూ.3.14035లక్షల మొత్తం 52మంది కుటు-ంబాలకు గాను సుమారు రూ.24.49.511లక్షల.చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రివర్యులు. బాధిత కుటు-ంభాలు తాము ఒక ప్రవేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బిల్లులు మంజూరు చేయమని మంత్రి అడుగగా తక్షణమే స్పందించి కొన్ని రోజులకే చెక్కులు మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు అందజేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు గతంలో వైద్యం చేయించుకొని ఉన్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోవచ్చని అన్నారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు-ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు,నిపుణులైన సిబ్బంది, అందుబాటు-లో ఉన్నారని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటు-ంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

పలు జిల్లాల ఎస్పీల బదిలీలు..నియామకాలు

అమరావతి,సెప్టెంబర్13(సాక్ష్యం): మొన్న ఐఎఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, వీటిలో ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు- జారీ చేసిన ఉత్తర్వుల్లో సీఎస్ స్పష్టం చేశారు. తిరుపతి ఎస్పీగా గతంలో తొలగించిన సుబ్బారయుడుని తిరిగి నియమించారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ: రాహుల్ మీనా, బాపట్ల జిల్లా ఎస్పీ: ఉమామహేశ్వర్,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ: అజితా వేజెండ్ల,తిరుపతి జిల్లా ఎస్పీ: సుబ్బారాయుడు,అన్నమయ్య జిల్లా ఎస్పీ: ధీరజ్ కునుగిలి,వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ: నచికేత్, నంద్యాల జిల్లా ఎస్పీ: సునీల్ షెరాన్ కొత్త ఎస్పీలుగా నియమితులయ్యారు. విజయనగరం జిల్లా ఎస్పీ: ఎ.ఆర్.దామోదర్,కృష్ణా జిల్లా ఎస్పీ: విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లా ఎస్పీ: వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీ: డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీ: హర్షవర్ధన్ రాజు,చిత్తూరు జిల్లా ఎస్పీ: తుషార్ డూడి,శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ: సతీష్ కుమార్ వీరంతా ఈ జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేయబడ్డారు. మరోవైపు శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యథాతథంగా కొనసాగుతారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఉంది. ఇక, ఈ వారంలో రోజుల వ్యవధిలోనే రెండు దశల్లో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆ వెంటనే ఐపీఎస్ అధికారులను కూటమి ప్రభుత్వం బదిలీ చేసింది.

# రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి

**కొత్త తరహా నేరాలను సాంకేతికతతో అరికట్టండి**
**శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు**
**జిల్లాల ఎస్పీలతో సిఎం చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబరు13 (సాక్ష్యం): రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలమని సీఎం అన్నారు. అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు- ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో ÷-థైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను.' అని సీఎం చంద్రబాబు అన్నారు. నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా -ల్గ÷కె-మోర్ మైన్లు ఉంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి.' అని చంద్రబాబు



అన్నారు. ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు- అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటు-ంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి వివరించారు. నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరు కూడా మారాలి. -టె-క్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో -టె-క్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీ-వీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళ్లు. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను -టె-క్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎంత నష్టం జరిగిదో... ఎన్ని గొడవలు జరిగేవో ఆలోచించండి. ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘీక శక్తులు భయపడేలా పని చేయండి. సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి. మహిళల వ్యక్తిత్వ హననం చేసే వాళ్లను ఉపేక్షించకండి. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ -క్రై-ం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్ గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... క్రిమినల్స్ కు భయం ఉండాలి. తప్పు చేస్తే దొరుకుతాం అనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి. ప్రజా ప్రతినిధులతో సామరస్యంగా, సమన్వయంతో పని చేయండి. తప్పు చేస్తే మాత్రం ఏ పార్టీ వాళ్లను అయినా శిక్షించండి. ఈ విషయంలో రాజీలేదు. మా ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పేదానిలో మంచి ఉంటే పాటించండి. తప్పు ఉంటే చేయమని చెప్పను. మా పార్టీ వాళ్లు చెప్పరు. ఇది కూటమి విధానం అని సీఎం అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది రియాక్ట్ రీచ్, రెస్పాండ్, రిజల్ట్ అనే విధానంలో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

**జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి**
**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు**

అమరావతి,సెప్టెంబర్13(సాక్ష్యం): రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని



వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల మచిలీపట్నంలో చోటు-చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు-కూమిటీ-లోని నేతలను సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ-సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అప్రమత్తం చేశారు.

## అమరావతిపై నాలుక మడత మాటలు

**ఆనాడు మూడుముక్కలాట ఆడింది వారే**
**ఇప్పుడు మాట మార్చిమాట్లాడిందీ వారే**
**వైకాపా తీరు మారకుంటే 11 సీట్లు కూడా రావు**
**డయేరియా మరణాల వార్తలు అబద్ధం**
**మీడియా సమావేశంలో మంత్రి నారాయణ**

విజయవాడ,సెప్టెంబర్13(సాక్ష్యం): వైకాపా అధ్యక్షుడు జగన్‌కు రాజధానిపై స్పష్టత లేదని మంత్రి నారాయణ విమర్శించారు. గతంలో మూడురాజధానులని ప్చారం చేసిన విషయం మరచిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. ఆనాడు వైకాపా బాధ్యతతాయుతంగా పనిచేసివుంటే ఇవాళ రాజధాని పూర్తి అయివుండేదన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. రాజధానికి 30వేల ఎకరాలు కావాలని అసెంబ్లీలో జగనే చెప్పారు. ఆ తర్వాత పొలిటికల్ గేమ్‌తో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్‌లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టవిటీ-, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. మళ్లీ ప్రభుత్వం రాగానే మాట మార్చారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని.. మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదన్నారు. రాజధానిని అభాసుపాలు చేసిన ఘనత జగన్‌దని అన్నారు. ఇలా చేస్తే భవిష్యత్‌లో ప్రజలు ఆ 11 సీట్లు-కూడా ఇవ్వరు. గదిలో కూర్చొని నలుగురైదుగురు ఇచ్చే సలహాలు పాటించకూడదు. సజ్జల ఆ పార్టీలో సీనియర్‌నేత.. ఆయన చెబితే వైకాపా చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని మంత్రి నారాయణ వివరించారు. విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఆర్‌ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు- చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. నూతన ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఈ సాయంత్రం లేదా రేపు ఉదయానికి నీటి పరీక్షల నివేదికలు వస్తాయన్నారు. రిపోర్టులు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డయేరియాకు కారణం తాగునీరా లేదా ఫుడ్ పాయిజన్ అన్నది స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు- తెలిపారు. ఇప్పటివరకు 150 మంది చికిత్స తీసుకుని ఇంటికెళ్లారని వివరించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ప్రజలెవరూ వదంతులు నమ్మవద్దని సూచించారు.

## నెల్లూరు కలెక్టర్‌గా హిమాంశు శుక్లా బాధ్యతలు

నెల్లూరు,సెప్టెంబరు13 (సాక్ష్యం): పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ గా హిమాన్షు శుక్లా బాధ్యతలు స్వీకరించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ కు విచ్చేసిన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్‌ఓ విజయ్ కుమార్ తదితరులు పుష్పగుచ్చారు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికగా, అనంతరం కలెక్టరేట్లోని వారి చాంబర్లో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య హిమాన్షు శుక్లా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హిమాన్షు శుక్లా ను నెల్లూరు జిల్లా కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. అనంతరం తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన పాత్రికేయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం తమ ప్రాణాల్ని అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పేరుమీద ఏర్పడిన నెల్లూరు జిల్లాకు కలెక్టర్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో జిల్లా కలెక్టర్లుగా ఎంతోమంది గొప్పగా పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటు-పడ్డారని, వారి స్ఫూర్తి తో పనిచేసి అభివృద్ధిని కొనసాగిస్తా మన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఇతరుల సమన్వయంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా గణనీయమైన పాత్ర పోషించాలని, ప్రభుత్వం చేసే మంచి పనులను అందరికీ తెలియజేయాలన్నారు.2013 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన హిమాన్షు శుక్లా , విశాఖపట్నం అసిస్టెంట్ కలెక్టర్ గా శిక్షణ పూర్తి చేసుకుని మొదటి పోస్టింగ్ తిరుపతి సబ్ కలెక్టర్ గా పనిచేశానని, అనంతరం టూరిజం డైరెక్టర్ గా, హ్యాండ్లూమ్స్ టెక్స్‌టైల్ మేనేజింగ్ డైరెక్టర్ గా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్ గా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గా పనిచేశానన్నారు. అనంతరం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా పనిచేస్తూ నెల్లూరు జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టానని వివరించారు.

## వచ్చే జూన్‌లో ఎగరనున్న విమానాలు

**తుదిదశకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు**
**పనులను పరిశీలించిన మంత్రి రామ్మోహన్ నాయుడు**

విజయనగరం,సెప్టెంబరు13 (సాక్ష్యం): భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇప్పటికే శరవవేగంగా పనులు పూర్తవుతున్నాయని అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీ-కి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు- గుర్తించామని చెప్పారు. మార్చి, ఏప్రిల్‌లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ-కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ- పెంచేందుకు దృష్టి సారించామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ 100 శాతం పనులు అయ్యాయని.. -టె-ర్మినల్ 79, ఏటిసి 90, బిల్డింగ్స్ 62, కనెక్టింగ్ రోడ్లు 68 శాతం పూర్తయిందని వెల్లడించారు. 2026 జూన్ లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 2026 లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్ పోర్ట్ అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ ఎలైన్మెంట్ మార్చారన్నారు. పెట్టు-బడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ అని విమర్శించారు.. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే వైసీపీ అడుగడుగునా అడ్డు పడుతుందని ఆరోపించారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడ్ లో చేయడానికి ప్రయత్నిస్తున్నామని.. కానీ వైసీపీ రౌడీయిజం చేస్తుందన్నారు. రెండు దశల్లో భోగాపురం విమానాశ్రయం నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. రూ.4,592 కోట్ల వ్యయంతో తొలి దశలో 22 ఏరో బ్రిడ్జిలు, 81,000 చదరపు మీటర్ల టెర్మినల్ బిల్డింగ్ నిర్మించనున్నారు.

2,203 ఎకరాల్లో విమానాశ్రయం విస్తీర్ణం పూర్తి చేయనున్నారు. ఇతర అవసరాలకు ఇటీవల మరో 500 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది.

ఒక్కోటీ- 3.8 కి.మీ. పొడవుతో రెండు రన్‌వేలు నిర్మిస్తున్నారు. ఏటా ప్రయాణికులు ఆరంభంలో 60 లక్షలమంది ఉండగా, అంచెలంచెలుగా ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. 2030 ప్రారంభంలో రెండోదశ నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మల్కాజ్‌గిరి శాసనసభ్యులు



**మల్కాజిగిరి సెప్టెంబర్ 13 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధిలో మరో ముందడుగు వేయబడింది. మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, షఫీ నగర్‌లో రూ. 28 లక్షల వ్యయంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే విధంగా మౌలాలి డివిజన్ పరిధిలోని షాదుల్లా నగర్‌లో రూ. 27 లక్షల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్ పనులకు మర్రి రాజశేఖర్ రెడ్డి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల నిత్యజీవితంలో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది. మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మధురిమ, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అమీనుద్దీన్, మేకల రాము యాదవ్, సత్యనారాయణ, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, ఆది నారాయణ, మారుతి ప్రసాద్, సంతోష్ గుప్త, హేమంత్ పటేల్, నవాబ్, దినేష్, మురళి నాయుడు, గణేష్, ఉషశ్రీ, గాయత్రీ,నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివంపేటలో వీధి కుక్కలను కోతులను కట్టడి చేసేది ఎవరు..?

పట్టించుకోని సంబంధిత అధికారులు





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని వీధి కుక్కలు మరియు కోతుల బెడదతో నిత్యం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వాటిని కట్టడికి సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలపై నిత్యం దాడులు చేస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయపడాల్సి వస్తుంది అని ఆవేదన చెందుతున్నారు. శివంపేట గ్రామంలో నిత్యం వివిధ వార్డులలో మరియు వీధులలో ఏదోచోట వీటివల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. చికిత్స నిమిత్తం వివిధ ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందుతున్నారు.

**అధికారుల చర్యలు శూన్యం..**

కుక్కలు మరియుకోతుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పలుచోట్ల కోళ్ల వ్యర్థాలు రోడ్డు ప్రక్కన ఇష్టరాజ్యంగా వేస్తుండడంతో కుక్కలు వాటికి అలవాటు పై మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శివంపేట గ్రామస్తులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పోలీసులను ఘనంగా సన్మానించిన జేఏసీ నాయకులు





**ఉప్పల్, సెప్టెంబర్ 13 (సాక్ష్యం):** ప్రజలకు నిరంతరం సేవలందించడంలో నాచారం పోలీసులు ఆదర్శంగా నిలుస్తున్నారని జేఏసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా నారాకృష్ణ పేర్కొన్నారు. శనివారం నాచారం పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ రుద్వీర్ కుమార్, ఎసై ప్రభాకర్ రెడ్డి, ఏఎస్ఐఐ ఇద్దయ్యలను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లరాధాకృష్ణ మాట్లాడుతూ వినాయ చవితి పండుగను పురస్కరించుకొని మండపాల నిర్వహణ, విమజ్జన%శీ% వంటి కార్యక్రమాలు కాంతియుతంగా ప్రజలు వండుగను జరుపుకునేలా చర్యలు తీసుకున్న పోలీసులకు అభినందనలు అన్నారు. అనంతరం ఇన్స్ పెక్టర్ రుద్వీర్ కుమార్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల విజయ్, ప్రేమ్ కుమార్, సాయిబాబా. గద్ద యుగంధర్, బి. గణేష్ గౌడ్, కొమ్మగల్ల వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి, మన్నె నర్సింహ్మారెడ్డి, శ్రీనవాస్ రెడ్డి, మల్కరి అశోక్, బైర సురేందర్, నరేంద్ర మోహన్, బొల్లం చంద్రమౌళి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యములో సేవా పఖ్వాడ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి

– జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్



**సెప్టెంబర్ 13 (సాక్ష్యం): న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మన భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా పఖ్వాడ అనే నివాదంతో దంతాలపల్లి మండల కేంద్రలో సేవా పఖ్వాడ మండల కన్వీనర్ పోలిశెట్టి ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాన శిబిరం జిల్లా అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో నిర్వహించాలి. ఒక్కో రక్తదాన శిబిరంలో కనీసం డెబ్బై ఐదు యూనిట్లు తగ్గకుండా నిర్వహించాలి. ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ అంశాలపై, మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీలో స్థాయిలో చిత్రలేఖనం నిర్వహించాలి. స్వచ్ఛభారత్: శక్తికేంద్రం, మండల కేంద్రంలో ముఖ్యమైన స్థానాలో నిర్వహించాలి. స్వచ్ఛభారత్ చేయడానికి ముందు పరిసరాల ఫోటో, స్వచ్ఛభారత్ నిర్వహించిన తర్వాత పరిసరాల ఫోటో, చిన్న వీడియోలు తీయాలి. ఈ కార్యక్రమానికి స్థానిక సెలబ్రెటీలను ఆహ్వానించాలి. నమో మారథాన్,యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో రెండు,మూడ్ కి.మీ నిర్వహించాలి. యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి. ప్రవాస్–బూతాయిలో మొక్కలు నాటడం, దీన్ దయాళ్ జీకి నివాళులు అర్పించడం, ప్రసంగం, జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం, డాక్యుమెంటరీ ప్రదర్శన, ఖాదీ స్టాల్ దివ్యాంగులకు సన్మానం, దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో నిర్వహించాలి. విశిష్ట (పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, అర్జున అవార్డ్ పొందిన) మహాత్మా గాంధీజీకి నివాళులు లాల్బహదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి, ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు చేయడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండగాని భరత్ కుమార్ గౌడ్ జిల్లా కౌన్సిలర్ సభ్యురాలు సరెడ్డి రాణి రెడ్డి, నియోజకవర్గ నాయకులు దాసరి మురళి,మండల నాయకులు సత్యనారాయణ, వీర గాని రమేష్ గౌడ్, మల్లరాజు ఉమేష్ జగదీశ్వర్ రాజశేఖర్,రాచకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పకడ్బందీగా యూరియా పంపిణీ

– మండల స్థాయిలో కో–ఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలి
– డిఏఓ, డిసిఓ, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఏఓలతో యూరియా సరఫరా (పంపిణీ) పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి సెప్టెంబర్ 13 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు,వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా సరఫరా పై జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయుటకు ఇప్పటికే వేసుకున్న ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి రైతు వేదికలు, ప్రాథమిక సహకార సొసైటీలు, తదితర కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో కచ్చితంగా ఉండాలని, రైతులకు వస్తున్న స్టాక్ వివరాలను తెలియపరచి వారిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలను సేకరించి వారికి యూరియాలు సరఫరా చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, టెంట్స్, చైర్స్ , సదుపాయాలు కల్పించాలని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, యూరియా పంపిణీ విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, సోషల్ మీడియా,వివిధ సామాజిక మాధ్యమాలలో యూరియా రాదేమో అని, కొన్నిచోట్ల అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, అలాంటి అసత్య ప్రచారాలను మండల స్థాయి లలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు, ఇప్పటికే (18) మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, సహకార, సంఘాల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందనీ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు,మండల స్థాయి యూరియా పంపిణీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించి పక్కాగా యూరియా పంపిణీ చేయాలన్నారు,ప్రస్తుతం ఉన్న కొనుగోలు కేంద్రాలతో పాటు అదనపు కొనుగోలు కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రద్దీ ఎక్కువగా ఉన్నచోట అదనపు క్యూ లైన్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది ద్వారా రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని,జిల్లాకు రావాల్సిన యూరియా కోట తోపాటు అదనపు యూరియా కోసం రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారుల ద్వారా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,యూరియా సరఫరా అయ్యే వాహనాల యొక్క వివరాలను పక్కాగా సమాచారం తెలుసుకొని నిత్యం గమనిస్తూ ఉండాలని అన్నారు,రెవెన్యూ డివిజనల్ అధికారులు నిత్యం కేంద్రాలను తనిఖీ చేస్తూ నివేదికలను సమర్పించాలని ఆదేశించారు, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు, ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, గణేష్, కృష్ణవేణి,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు అజ్మీరా శ్రీనివాసరావు, విజయ్ చంద్ర, శ్రీనివాస్,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## " న్యూట్రీషన్ మంత్"ను జరుపుకున్న లాలాగూడలోని సెంట్రల్ హాస్పిటల్






**సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (సాక్ష్యం)** లాలా గూడలోని సెంట్రల్ హాస్పిటల్ 'మెరుగైన జీవితం కోసం సరిగ్గా తినండి' అనే థీమ్‌తో " న్యూట్రీషన్ మంత్" జరుపుకుంటోంది. దీనిలో భాగంగా సెంట్రల్ హాస్పిటల్‌లో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల రాజారాం సమక్షంలో ఒక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో లాలా గూడలోని సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఐ. శివ నాగ ప్రసాద్, ఇతర సీనియర్ వైద్యులు, నర్సులు, కుటుంబ నియంత్రణ సిబ్బంది, రోగులు మరియు విద్యార్థులు, దాదాపు 200 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సదస్సులో సెంట్రల్ హాస్పిటల్‌లోని సీనియర్ డైటీషియన్ ఆహార మోతాదు, ఫైబర్ అధికంగా ఉండే 7 ఆహార సమూహాలు మరియు రోజువారీ జీవితంలో తృణధాన్యాలను చేర్చడంపై ప్రాధాన్యత ఇచ్చారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నుండి డాక్టర్ రాగిణి రోజువారీ ఆహారంలో చేర్చాల్సిన వివిధ పోషకాలపై దృష్టి పెట్టారు. ఊబకాయానికి దారితీసే అంశాలపై ఆమె వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినమని ప్రోత్సహించారు. ఈశ్వరీ బాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ పయనీర్ కాలేజ్ నర్సింగ్ విద్యార్థులు పాలిచ్చే, గర్భిణీ తల్లులకు ఆరోగ్యకరమైన ఆహారంపై వివిధ చార్టులు, పి.ఈ.ఎం చార్టులు వివిధ వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మలా రాజారామ్ మాట్లాడుతూ ఇది ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతపై సిబ్బంది , రోగులలో అవగాహన కల్పించడానికి సెంట్రల్ హాస్పిటల్ చేపట్టిన గొప్ప చొరవ అని అన్నారు. ఒత్తిడి లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి వారి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పాల్గొన్న వారందరినీ ప్రోత్సహించారు.

## దేశవ్యాప్తంగా ఐఎఫ్ డబ్ల్యూజేను బలోపేతం చేద్దాం

– సమస్యలపై సమిష్టిగా పోరాడదాం – జాతీయ సమావేశాల్లో వక్తల పిలుపు – జోధ్ పూర్‌లో ముగిసిన జాతీయ సమావేశాలు






**జోధ్ పూర్/రాజస్థాన్, సెప్టెంబర్ 13: (సాక్ష్యం):** జర్నలిస్టుల హక్కుల ఉద్యమంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే)ను దేశవ్యాప్తంగా బలోపేతం చేసి జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరాటం చేయాలని ఆ సంఘం జాతీయ సమావేశాల్లో పలువురు నేతలు పిలుపునిచ్చారు. రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరిగిన ఐఎఫ్ డబ్ల్యూజే మూడు రోజుల జాతీయ సమావేశాలు శనివారం ముగిసాయి. మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా జరిగిన ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల నుంచి 500 మంది ప్రతినిధులు, ఐఎఫ్ డబ్ల్యూజే నాయకులు పాల్గొన్నారు. జర్నలిస్టుల వేజ్ బోర్డు, సీనియర్ జర్నలిస్టుల పెన్షన్ స్కీం, రైల్వే రాయితీ పాస్, జర్నలిస్టుల రక్షణ చట్టం తదితర అంశాలతో పాటు ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఆయా సమస్యల సాధనకై జాతీయ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో పలు రాష్ట్రాల నేతలు అన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. తెలంగాణలో పాలకుల నిర్లక్ష్యం చేస్తున్నారు ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాల్లో తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని, గత ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని అన్నారు. ఒకవైపు జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, బౌతిక రక్షణ లేదని, మీడియా సంస్థల్లో 80 శాతం జర్నలిస్టులకు వేతనాలు లేవని అన్నారు. యాజమాన్యాలు, ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. తమ రాష్ట్రంలో కొన్ని జర్నలిస్టు సంఘాలు అధికార పదవుల కోసం ప్రభుత్వాలకు తలొగ్గి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులివ్వలేదని అన్నారు. అక్రెడిటేషన్ విషయంలో చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేసే విధంగా కొత్త జీవో తీసుకురాబోతున్నారని ఆయన తెలిపారు. తమ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరిగినా తమ సంఘం ఊరుకోదని మామిడి సోమయ్య హెచ్చరించారు. ముగింపు సమావేశంలో రాజస్థాన్ రాష్ట్ర మంత్రి కె.కె. విష్ణోయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేంద్ర సింగ్ రాథోడ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశాల్లో ప్రత్యేక అతిథులుగా పోకరన్ ఎమ్మెల్యే మహంత్ ప్రతాప్ పూరి, జోధ్‌పూర్ మేయర్ వనితా సేథ్, బిజెపి నగర అధ్యక్షుడు రాజేంద్ర పలివాల్, పోలీస్ కమిషనర్ ఓంప్రకాష్ పాశ్వాన్, జిల్లా కలెక్టర్ గౌరవ్ అగర్వాల్, జిల్లా మండలి సిఇఒ ఆశిష్ మిశ్రా, సాధ్వి ప్రీతి ప్రియవంద, మాజీ ఎమ్మెల్యే మనీషా పన్వర్, మార్వాడ్ రాజ్‌పుత్ సభ అధ్యక్షుడు హనుమాన్ సింగ్ ఖంగ్రా, సీనియర్ జర్నలిస్టులు ఆయేషా ఖనం, అమిత్ భట్, ఐఎఫ్‌డబ్ల్యుజె జాతీయ ప్రధాన కార్యదర్శి విపిన్ ధులియా, కార్యదర్శులు విశ్వదేవ్ రావు, పులిపలుపుల ఆనందం, శాంతకుమారి, కోశాధికారి మోహన్ కుమార్, రజత్ మిశ్రా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్,జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపురావు, కంతేటి రమాదేవి, సీనియర్ జర్నలిస్టులు పంతాటి రవీందర్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# యూరియా దొరకక రైతు ఆత్మహత్యాయత్నం

– నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స – రైతులు ధైర్యంగా ఉండాలి మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట సెప్టెంబర్ 13 ( సాక్ష్యం న్యూస్ ) :** యూరియా బస్తాల కోసం తిరిగి తిరిగి అలసి సొలసిపోయిన రైతు చివరికి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి ... కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన మల్లెల నరసయ్య అనే రైతు గత నెల రోజులుగా యూరియా బస్తాల కోసం తిరిగి తిరిగి అలసిపోయి పంట చేతికస్తుందో లేదో పెట్టిన పెట్టుబడి తిరిగి రాదనే మనస్థాపనతో వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. చుట్టుప్రక్కల వాళ్లు గమనించిన రైతులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి నరసయ్యను పరామర్శించి ఆయనకు అందుతున్న వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజుల నుండి యూరియా కొరతతో రైతులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నా స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి అసమర్థ ప్రభుత్వం వల్లనే రైతులకు ఇలాంటి దుస్థితి ఎదురవుతుందన్నారు. యూరియా దొరకక పంట నష్టపోయిన రైతులు ఎవరు అధైర్యపడవద్దని పంటల కంటే కూడా ప్రాణాలు ముఖ్యమన్నారు. రైతులు ఎవరు ఆధైర్య పడొద్దు ధైర్యంగా నిలబడి ప్రభుత్వంతో కొట్లాడి పంటలను కాపాడుకోవాలి. రైతులు తమ పంటలను కోల్పోయి అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రావడానికి ప్రధాన కారణం ప్రభుత్వం అసమర్థతే. స్థానిక మంత్రి సీతక్క తన నియోజకవర్గ రైతులను కాపాడుకునే స్థితిలో లేకపోవడం దురదృష్టకరం .ఇప్పటికైనా రైతులకు అదనంగా యూరియా అందించి పంటలను, రైతులను కాపాడుకోవాలని మంత్రి సీతక్కకి విజ్ఞప్తి చేస్తున్నాను.రైతుల ఈ దుస్థితికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,స్థానిక మంత్రి సీతక్క వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను పోరాడుదాం ఎదురు తిరుగుదాంవకానీ ఆత్మహత్యలు చేసుకోవద్దు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని తెలిపారు.వరంగల్ ఉమ్మడి జిల్లాలో యూరియా తీవ్రతకు ఎక్కువగా ఉందన్నారు. పాలిచ్చే తల్లులు కూడా యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడే పరిస్థితి ఉందన్నారు. మంత్రి సితక్క ముఖ్యమంత్రికి మీరు చాలా దగ్గర ఈ ప్రాంతానికి వందనాలు లారీల యూరియా తెచ్చే ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు.ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూరియా యూరియా కోసం పోరాటం పోరాటాలు చూసుకుంటే తెలంగాణ ఉద్యమం పోరాటాల కంటే తీవ్రంగా పోరాటాలు చేస్తున్న రైతులు రైతులకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి లేకపోతే ఎమ్మెల్యేలు మంత్రులను గ్రామాల్లో తిరుగనివ్వం అని అన్నారు.రోజుకు ఒక ప్రకటన చేస్తు రైతులకు సరిగా యూరియా అందించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షుడు వేణు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనుముద్దుల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేవోజు సదానందం, వార్డ్ అధ్యక్షులు ఇతర మండల పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యతలు పాల్గొన్నారు.

## తమ గ్రామానికి యూరియా అందించాలి

- ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకునిపై చర్యలు తీసుకోవాలి
- ధర్నాకు దిగిన మల్లుపల్లి గ్రామ రైతులు
- దుబ్బాక సిఐ హామీతో ధర్నా విరమించిన రైతులు





**మిరుదొడ్డి, సెప్టెంబర్ 13 ( సాక్ష్యం న్యూస్ ) :** యూరియా కోసం వెళ్తే తమ గ్రామ రైతులకు యూరియా బస్తాలు ఇవ్వమని చెప్పడంతో రైతులు ఆగ్రహించారు. ఎక్కడికి వెళ్ళినా తమ గ్రామస్తులకు యూరియా కోసం ఇబ్బందులు కలుగుతున్నాయంటూ మల్లుపల్లి రైతులు రాస్తారోకో చేపట్టారు. శనివారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం లింగుపల్లి చౌరస్తా వద్ద మల్లుపల్లి గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు . యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రారం రైతు వేదిక క్లస్టర్ పరిధిలో మల్లుపల్లి గ్రామం ఉన్నప్పటికీ, యూరియా వచ్చిందని అక్కడికి వెళ్తే మల్లుపల్లి రైతులకు యూరియా ఇవ్వడం లేదని వాపోయారు. యూరియా ఇవ్వాలని ఫర్టిలైజర్ నిర్వాహకులను అడుగుతే, ఇవ్వమని దురుసుగా మాట్లాడడం జరుగుతుందని ఆరోపించారు. ఫర్టిలైజర్ నిర్వాహకులపై చర్య తీసుకోవడంతో పాటు తమ గ్రామానికి యూరియా లారీని తెప్పించాలంటూ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, గంటపాటు రాస్తారోకో చేయడంతో దుబ్బాక సిఐ శ్రీనివాస్ చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వ్యవసాయ అధికారులతో ఫోన్లో మాట్లాడి యూరియా లారీ వచ్చే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

## ఆకస్మికంగా ఐఐఐటి కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే

– వసతులు ఎలా ఉన్నాయని హాస్టల్ విద్యార్థులతో కాసేపు మచ్చట్లు







**మహబూబ్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 13 ( సాక్ష్యం న్యూస్ ) :** మహబూబ్ నగర్ ఐఐఐటి కళాశాలలో వసతులు ఎలా ఉన్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శనివారం సాయంత్రం ఆకస్మికంగా ఐఐఐటి కళాశాలను సందర్శించి, హాస్టల్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు . ఈ సందర్భంగా ఎక్కడి నుంచి వచ్చారని, పదవ తరగతి లో మార్కులు ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో భోజనం ఎలా ఉందని అడగగా, ఇంటి భోజనం మాదిరిగా ఉందని వారు చెప్పారు. లెక్చరర్స్ పాఠ్యాంశాలు ఎలా బోధిస్తున్నారు? అర్థం అవుతుందా ? అని ఆయన అడిగారు. లెక్చరర్స్ మంచిగా బోధిస్తున్నారని, పాఠ్యాంశాలు చాలా బాగా అర్థం అవుతున్నాయని విద్యార్థులు ఎమ్మెల్యే గారితో చెప్పారు. సమయాన్ని వృధా చేయకుండా, కలిసిమెలిసి ఉండాలని, మంచిగా చదువుకొని మహబూబ్ నగర్ ఐఐఐటి కళాశాల ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ఐఐఐటి కళాశాల ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు లీడర్ రఘు, యాదిరెడ్డి, రెడ్డి సేవా సంఘం సభ్యులు సురేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకోండి

– గ్రూప్ వన్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జి విచారణ జరగాలి – నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
– జాబ్ క్యాలెండర్ కాదు జాబ్ లెస్ క్యాలెండర్ – సిద్దిపేటలో మెగా జాబ్ మేళా
– హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్ధిపేట , సెప్టెంబర్ 13 ( సాక్ష్యం న్యూస్ ) :** జీవితంలో మొదటి అడుగు వేయడం ముఖ్యమని , చిన్న ఉద్యోగం అయినా మొదలు పెట్టాలి. పోటీ ప్రపంచంలో ముందుకు సాగడానికి కృషి, పట్టుదల అవసరమని నిరుద్యోగులకు హరీష్ రావు సూచించారు.సిద్దిపేటలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ పేరుతో ప్రభుత్వం తప్పించుకుంటోందని, అది నిజానికి జాబ్ లెస్ క్యాలెండర్ అని హరీష్ రావు ఎద్దేవా చేశారు.గ్రూప్ వన్ పరీక్షల అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరగాలి, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్ కి వెళ్ళడం ప్రభుత్వం నిర్లక్ష్యం, మూర□త్వం అన్నారు.రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు.రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు.ప్రియాంక గాంధీ చెప్పిన నాలుగువేల నిరుద్యోగ భృతి కూడా అమలు కాలేదని తేల్చిచెప్పారన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు చేయాల్సిన ఐటీ టవర్, వెటర్నరీ కాలేజ్, వేయి పడకల ఆసుపత్రి వంటి ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.రేవంత్ రెడ్డి వెటర్నరీ కాలేజ్ ను తన నియోజకవర్గమైన కొడంగల్ కి తరలించారని ఆరోపించారు.సిద్దిపేటలో జాబ్ మేళాకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.అబ్బాయిల కంటే అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని ప్రశంసించారు.ఈ జాబ్ మేళాలో సుమారు ముప్పై కంపెనీలు పాల్గొని, నిరుద్యోగులకు అవకాశాలను కల్పిస్తున్నాయన్నారు. మీ ఆలోచనలను సిద్దిపేట, హైదరాబాద్ వరకు పరిమితం చేయకండని, ముంబై, ఢిల్లీ, ప్రపంచ వ్యాప్తంగా మీ ప్రతిభను చాటండని ప్రోత్సహించారు.

# ప్రతి ఒక్కరికి విజయాలకు విద్యనే కీలకం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ఉత్తమ కరస్పాండెంట్లకు, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేత
- పదవ తరగతి 100 శాతం ఫలితాల తోపాటు విద్యార్థులలో నైతిక విలువలు పెంచాలి
- అన్ని రంగాల్లో మహబూబ్ నగర్ ఫస్ట్ గా నిలవాలి
- ప్రైవేటు విద్యాసంస్థల వెల్ ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసుకోవాలని సూచన
- వెల్ఫేర్ ఫండ్ కు తన వంతుగా 10 లక్షలు విరాళం











**మహబూబ్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 13 ( సాక్ష్యం న్యూస్ ) :** ప్రతి ఒక్కరి కి తమ జీవితంలో విజయం సాధించడానికి విద్యనే కీలకం అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ – తెలంగాణ రికగ్నిషన్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ట్రెస్మా ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరంలోని ఎఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆచార్య దేవోభవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రైవేటు విద్యాసంస్థల ఉత్తమ కరస్పాండెంట్లకు, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి, ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65% విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం కల్పిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, మీ సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు తనకు ఉందన్నారు. అందుకే అన్నింట్లో వెనుకబడి లేబర్ జిల్లాగా, వలసల జిల్లాగా పేరుగాంచిన ఈ జిల్లాలో అనతికాలంలోనే పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ మరియు లా కళాశాలను, ప్రతిష్టాత్మకమైన ఐఐఐటి కళాశాలను, ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలను తీసుకుని వచ్చామని ఆయన గుర్తు చేశారు. రానున్న పది సంవత్సరాల్లో సుమారు 10 వేల మంది విద్యార్థుల వరకు ఇంజనీరింగ్ పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించాలంటే కొత్తగా ఉపాధి అవకాశాలు కల్పించే కంపెనీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి కంపెనీలు ఏర్పాటు చేయడానికి వచ్చినా , ముందుగా మహబూబ్ నగర్ జిల్లా చుట్టుపక్కల ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాం అని ఆయన తెలిపారు. ఆరోగ్య భీమా మీ అందరికీ ఎంతో అవసరం ఉందన్నారు. ఆపదలో మిమ్మల్ని ఆదకోనేందు ఉద్దేశించి, ఆరోగ్య సమస్యలకు పరిష్కారించేందుకు ప్రైవేటు స్కూల్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రతి నెలా 250 రూపాయలను చెల్లించాలని, అంతే మొత్తంలో ఆయా పాఠశాల యాజమాన్యం కూడా చెల్లించాలని సూచించారు. ఆపత్కాలంలో ఈ వెల్ఫేర్ ఫండ్ మిమ్మల్ని రక్షిస్తుందన్నారు. ఈ మొత్తం కూడా రానున్న ఐదు సంవత్సరాల కాలంలో మన మహబూబ్ నగర్ జిల్లా ప్రైవేటు స్కూల్స్ ఉపాధ్యాయులు, మరియు వారి మేనేజ్మెంట్ కలిసి సుమారు 13 కోట్లు రూపాయలు వెల్ఫేర్ ఫండ్ తయారు అవుతుంది అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ట్రస్మా వెల్ఫేర్ ఫండ్ కు 10 లక్షల రూపాయలను అందజేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమం రాష్ట్రం మొత్తం విస్తరించేందుకు ట్రస్మా ప్రయత్నం చేయాలన్నారు. తెలంగాణ హక్కుల కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ లోకి కార్పోరేట్ విద్యా సంస్థల ప్రవేశం లేదన్నారు. మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు విద్యా మహోత్సవం ఏర్పాటు చేసుకుందామని ఆయన సూచించారు. మన ముఖ్యమంత్రి మనకు ఒక లక్ష్యం కేటాయించారని ఆ లక్ష్యం మన మహబూబ్ నగర్ జిల్లా లో చదువుతున్న ప్రతి పాఠశాల నుంచి కనీసం ఇద్దరు లేదా ముగ్గురు మన మహబూబ్ నగర్ పిల్లలే ఐఐఐటి మహబూబ్ నగర్ కళాశాలలో సీటు సంపాదించే విధంగా మనం లక్ష్యం చేరుకోవాలని సమిష్టి బాధ్యత తీసుకొని విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మధుసూదన్, గౌరవ అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.క్రాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు జి.వంశీ మోహన్, కిరణ్మై , రిషి విద్యాసంస్థల డైరెక్టర్ చంద్రకళా వెంకటయ్య, లుంబిని లక్ష్మణ్ గౌడ్, విజేత డైరెక్టర్ వెంకట్ రెడ్డి , అక్షర విజయ్ కుమార్, ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు , జలజం రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంగ్లాండ్ ప్రపంచ రికార్డ్ విజయం

## టీ20ఐలో అత్యధిక స్కోరు
## జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో విజయం

సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు ప్రపంచ రికార్డ్ సృష్టించింది. సిరీస్ లో భాగంగా రీసెంట్‌గా జరిగిన రెండో టీ20లో సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ చిత్తుగా ఓడించింది. ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ 141 భారీ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో ఆ జట్టు తొలుత 300ం స్కోర్ సాధించింది. అనంతరం అద్భుత బౌ లింగ్‌తో ప్రత్యర్థిని 158 పరుగులకే కట్టడి చేసిన ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. దీంతో పలు ప్రపంచ రికార్డులు నమోదు అయ్యాయి.మాంచెస్టర్ వేదికగా శుక్రవారం రెండో టీ20 జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్- జాస్ బట్లర్ ఈ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీళ్ల దెబ్బకు సౌతాఫ్రికా బౌలింగ్ విభాగం కుదేలైంది. తొలి వికెట్‌కు కేవలం 7.1 ఓవర్లలోనే 126 పరుగులు జోడించారు. బట్లర్ 30 బంతుల్లోనే 83 పరుగులతో రఫ్ఫాడించాడు. అతడు 276.67 స్ట్రైక్ రేట్‌తో ఆడడం విశేషం. ఓపెనర్లిద్దరు ఓ రేంజ్‌లో ప్రత్యర్థి బౌ లర్లను ఉతికి ఆరేశారు. అయితే 7.1 ఓవర్ వద్ద ఫార్ట్యూన్ బౌలింగ్‌లో బట్లర్ ఔటయ్యాడు. ఆ తర్వాత సాల్ట్ చెలరేగిపోయాడు. 60 బంతుల్లోనే సాల్ట్ 141పరుగులుతి భారీ శతకం సాధించి ఔరా అనిపించాడు. ఇందులో 15 ఫోర్లు, 8 సిక్స్‌లు ఉ ండడం విశేషం. ఈ ఇద్దరితోపాటు జాకబ్ బెతేల్ (26 పరుగులు), హ్యారీ బ్రూక్ (41తి పరుగులు) చేశారు. దీంతో ఇంగ్లాండ్ టీ20 చరిత్రలో తొలిసారి 300 పరుగుల మార్క్ అందుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్నేషనల్ టీ20లో 300ం స్కోర్ నమోదు చేసిన మూడో జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. ఇంతకుముందు జింబాబ్వే (344/4 పరుగులు %జం% గాంబియా), నేపాల్ (314/3 %జం% మంగోలియా) ఈ ఫీట్ అందుకున్నాయి. అయియి ఐసీసీ ఫుల్ మెంబర్ టీమ్ (అంటే టెస్టు ఆడే దేశాలు)పై బాదిన అరుదైన ఇంగ్లాండ్ సాధించింది.కాగా, అంతర్జాతీయ టీ20ల్లో ఫుల్ మెంబర్ టీమ్‌పై అత్యధిక స్కోర్ చేసిన భారత్ రికార్డును ఇంగ్లాండ్ తాజా మ్యాచ్‌తో బ్రేక్ చేసింది. ఇదివరకు ఈ లిస్ట్‌లో భారత్ ఉండేది. గతేడాది బంగ్లాదేశ్ పై టీమ్ఇండియా 297 పరుగులు చేసింది. ఇప్పుడు ఇంగ్లాండ్ 304 రన్స్‌తో భారత్ రికార్డ్ బద్దలుకొట్టింది.ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది సాల్ట్ బ్యాటింగ్ గురించే. అతడు తొలి ఓవర్ నుంచే రెచ్చిపోయాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును జెట్ స్పీడ్‌తో పరిగెత్తించాడు. అతడి దెబ్బకు కగిసో రబాడ (70 పరుగులు), విలియమ్స్ (62 పరుగులు), మార్కో జాన్సన్ (60 పరుగులు) లాంటి స్టార్ బౌ లర్లకు సైతం భారీ స్థాయిలో పరుగులు ఇచ్చుకున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ తరపున వేగవంతమైన టీ20 సెంచరీ (39 బంతుల్లో) చేసిన రికార్డ్ కొట్టాడు. అలాగే ఆ జట్టు నుంచి టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన బ్యాటర్‌గానూ నిలిచాడు. కాగా, సాల్ట్ 2025 ఐపీఎల్‌లోనూ ఆర్సీబీ తరుపున అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ 16.1 ఓవర్లలోనే 158 రన్స్‌కు ఆలౌట్ చేసింది. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. టీ20 చరిత్రలోనే ఇంత భారీ తేడాతో నెగ్గిన జట్టుగా ఇంగ్లాండ్ వరల్డ్ రికార్డ్ కొట్టింది. జాంబియా బౌలర్లు చాలా నిస్సహాయంగా కనిపించారు. వీరంతా జింబాబ్వే బ్యాటర్స్ ముందు వికెట్ల కోసం వేడుకుంటూ కనిపించారు. జింబాబ్వే తరపున, కెప్టెన్ సికందర్ రజా కేవలం 43 బంతుల్లో 133 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సికందర్ రజా 309.30 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. దీంతో పాటు, తదివానాషే మరుమాని 19 బంతుల్లో 62 పరుగులు చేశాడు. తదివానాషే మరుమాని 326.31 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అదే సమయంలో, క్లైవ్ మదండే 17 బంతుల్లో 53 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. క్లైవ్ మదండే 311.76 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి 3 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జాంబియా జట్టు 14.4 ఓవర్లలో కేవలం 54 పరుగులకే కుప్పకూలింది. ఆ విధంగా, జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. జింబాబ్వే తరపున బ్రాండన్ మావుటా, రిచర్డ్ న్గారవా తలో 3 వికెట్లు పడగొట్టారు. వెస్లీ మాధేవెరె 2 వికెట్లు, ర్యాన్ బర్ల్ 1 వికెట్ తీశారు. జింబాబ్వే తరపున కేవలం 43 బంతుల్లో 133 పరుగులు చేసి అజేయంగా నిలిచిన సికందర్ రజా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

# ఒమన్‌పై పాకిస్తాన్ గెలుపు..

ఆసియా కప్ 2025లో భాగంగా ఒమన్ పై పాకిస్థాన్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 160 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఒమన్ జట్టు 67 పరుగులకే ఆలౌట్ అయి, 93 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఒమన్ బౌలర్లు రాణించినా, బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అయితే భారత్‌తో కీలక మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ బ్యాటింగ్ బలహీనతలు బయటపడటం ఆందోళన కలిగిస్తోంది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్‌కు ఓపెనింగ్ దారుణంగా మొదలైంది. మొదటి ఓవర్లోనే ఓపెనర్ సైమ్ ఆయుబ్ పరుగులేమీ చేయకుండానే ఔటయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన మహ్మద్ హారిస్ (66), సాహిబ్జాదా ఫర్హాన్ (29)తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 85 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.హారిస్ 43 బంతుల్లో 3 సిక్సులు, 7 ఫోర్లతో 66 పరుగులు చేశాడు.

కానీ ఫర్హాన్ 29 బంతుల్లో 29 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. హారిస్ ఔటైన తర్వాత, పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా(0), హసన్ నవాజ్ (9) తక్కువ పరుగులకే ఔటయ్యారు. వికెట్లు పడుతుండటంతో రన్ రేట్ తగ్గింది. చివర్లో ఫఖర్ జమాన్ (16 బంతుల్లో 23), మహ్మద్ నవాజ్ (10 బంతుల్లో 19) వేగంగా పరుగులు చేసి స్కోరును 160కి చేర్చారు.ఈ మ్యాచ్‌లో ఒమన్ బౌలర్లు అద్భుతంగా రాణించారు.

ఆమిర్ కలీమ్ 4 ఓవర్లలో 31 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. షా ఫైసల్ కూడా 4 ఓవర్లలో 34 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా భారీ స్కోరు సాధించాలని ఆశించినా, ఒమన్ బౌలర్లు దాన్ని అడ్డుకున్నారు.



చివరగా, పాకిస్తాన్ ఈ మ్యాచ్ గెలిచినప్పటికీ, కెప్టెన్, ఓపెనర్ బ్యాటింగ్‌లో విఫలమవడం, జట్టు మధ్య ఓవర్లలో తడబడటం వంటి లోపాలు బయటపడ్డాయి. ఈ లోపాలను సరిదిద్దుకుని భారత్‌తో జరిగే మ్యాచ్‌కు ఎలా సిద్ధమవుతుందో చూడాలి.

# ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై తొలిసారి ఆడనున్న ఐదుగురు భారత ఆటగాళ్లు?

ఆపరేషన్ సిందూర్ తర్వాత, పాకిస్తాన్‌తో భారతదేశం పాల్గొనడంపై సందేహాలు తలెత్తడంతో, ఆసియా కప్ 2025 అనిశ్చితిని ఎదుర్కొంది. చివరికి, భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో అభిమానులు ఈ పోరును చూడబోతున్నారు. ఈ మ్యాచ్ కోసం ఇంకా టీమ్ ఇండియాను ప్రకటించలేదు. భారత జట్టులో ఐదుగురు ఆటగాళ్లు ఉ న్నారు, వీరు పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌లో ఈ ఆటగాళ్లకు పాకిస్తాన్‌తో ఆడే అవకాశం లభించవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య 2012-13 నుంచి ఎలాంటి ద్వైపాక్షిక సిరీస్ జరగలేదు. ఈ రెండు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు అంతర్జాతీయ, ఆసియా ఈవెంట్స్‌లో మాత్రమే జరుగుతాయి. దీని కారణంగా, భారత జట్టులో చేరిన యువ ఆటగాళ్లు ఇప్పటివరకు పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ ఆటగాళ్లలో భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ సంజు శాంసన్, జితేశ్ శర్మ పేర్లు ఉన్నాయి. వీరితో పాటు తిలక్ వర్మ, రింకు సింగ్ కూడా పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. భారతదేశానికి చెందిన ఈ ఐదుగురు ఆటగాళ్లలో ముగ్గురికి ఆసియా కప్ మొదటి మ్యాచ్‌లో అవకాశం లభించింది. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్ యూఏఈతో జరిగిన ప్లేయింగ్ ఎలెవన్ జట్టులో ఉ న్నారు. ఒకవేళ టీమ్ ఇండియా పాకిస్తాన్‌తో జరిగే ప్లేయింగ్ ఎలెవన్ జట్టులో ఎలాంటి మార్పులు చేయకపోతే, ఈ ఆటగాళ్లు పాకిస్తాన్‌తో తమ కెరీర్‌లో తొలి మ్యాచ్ ఆడతారు. అదే సమయంలో రింకు సింగ్, జితేశ్ శర్మలు వేచి చూడాల్సి ఉ ంటుంది. పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ ప్లేయింగ్ ఎలెవన్‌ను సెప్టెంబర్ 14న మ్యాచ్‌కు ముందే ప్రకటించవచ్చు. ఆసియా కప్ 2025 టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది. అదే సమయంలో భారత జట్టులో శు భ్‌మన్ గిల్, కుల్దీప్ యాదవ్ ఇద్దరు ఆటగాళ్లు ఉన్నారు, వీరు పాకిస్తాన్‌తో %వాణ×% మ్యాచ్‌లు ఆడారు, కానీ టీ20లో ఇంతకు ముందు పాకిస్తాన్‌తో ఎప్పుడూ ఆడలేదు. సెప్టెంబర్ 14న గిల్, కుల్దీప్ పాకిస్తాన్‌తో తొలి టీ20 మ్యాచ్ ఆడవచ్చు. భారత స్పిన్నర్లు, ముఖ్యంగా కుల్దీప్ యాదవ్ , వరుణ్ చక్రవర్తి పాకిస్తాన్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌కు ఇబ్బంది పెడతారని వసీం అక్రమ్ హెచ్చరిస్తున్నారు. "పాకిస్తాన్ మిడిల్-ఆర్డర్ బ్యాటింగ్ భారత స్పిన్నర్లతో ఇబ్బంది పడుతుంది. జస్ప్రీత్ బుమ్రాను భయంకరంగా కనిపించవచ్చు కానీ, కానీ వరుణ్, కుల్దీప్ వంటి వారు బ్యాటర్లను ఇబ్బంది పెట్టవచ్చు. బంతి పిచ్ అయిన తర్వాత ఒక బ్యాటర్ బంతిని రీడ్ చేస్తున్నాడంటే ఏమి జరుగుతుందో తెలియదని అర్థం" అని చెప్పారు. పాకిస్తాన్ లాగానే భారతదేశం కూడా 2025 ఆసియా కప్‌లో ఒకే ఒక్క మ్యాచ్ ఆడినప్పటికీ, ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కు కుల్దీప్ యాదవ్ ఎంత ఇబ్బందికరంగా ఉంటాడో చూపించడానికి ఇది సరిపోతుంది. భారత 11 ఇదే కావచ్చు: అభిషేక్ శర్మ - ఓపెనర్, శుభ్‌మన్ గిల్ - ఓపెనర్, తిలక్ వర్మ - బ్యాటర్, సూర్యకుమార్ యాదవ్ - బ్యాటర్, సంజు సామ్సన్ - కీపర్-బ్యాటర్, హార్దిక్ పాండ్యా - ఆల్ రౌండర్, శివమ్ దూబ్టే - ఆల్ రౌండర్, అక్షర్ పటేల్ - స్పిన్నర్, వరుణ్ చక్రవర్తి - స్పిన్నర్, కుల్దీప్ యాదవ్ - స్పిన్నర్ , జస్ప్రీత్ బుమ్రా - పేసర్.

బెంచ్: అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రింకు సింగ్, జితేష్ శర్మ.



# మ్యాచ్‌పైనే ఫోకస్ పెట్టండి

## టీమ్ఇండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్

ఆసియా కప్‌లో భాగంగా దుబాయ్ వేదికగా ఆదివారం భారత్- పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందే వాతావరణం అంతటా వేడెక్కింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ఇరుజట్లు తలపడడం ఇదే తొలిసారి. ఇప్పటికీ రెండు దేశాల మధ్య వివాదాలు సద్దుమణగలేదు. ఇలాంటి పరిస్థితిలో పాకిస్థాన్‌తో భారత్ క్రికెట్ ఆడకూడదని అనేక మంది అభిమానులు, నెటిజన్లు డిమాండ్ చేశారు. బాయ్‌కాట్ అంటూ ట్రెండ్ కూడా చేస్తున్నారు. మరి ఈ నేపథ్యంలో టీమ్ఇండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ ఈ వ్యవహారంపై స్పందించాడు. టీమ్ఇండియా ప్లేయర్లు క్రికెట్‌పై మాత్రమే దృష్టి సారించాలని, మిగిలిన ఏ విషయాలను పట్టించుకోకూడదని బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ స్పష్టం చేశారు. "బీసీసీఐ ప్రభుత్వ నిర్ణయంతో పూర్తిగా ఏకీభవించింది. పాక్‌తో మ్యాచ్ గురించి బోర్డు క్లారిటీ ఇచ్చినప్పటి నుంచీ మా దృష్టి మ్యాచ్‌పై మాత్రమే ఉంది. భారత్- పాక్ మ్యాచ్ ఎల్లప్పుడూ ఆసక్తికరమే. ప్లేయర్లు కూడా మైదానంలో ఆటపైనే మొత్తం ఫోకస్ పెట్టాలి. మిగతా విషయాలేవీ పట్టించుకోకూడదు" అని కోటక్ చెప్పారు. అనంతరం ఇరుజట్ల కెప్టెన్లు దూకుడుగానే ఉంటామని అన్నారు. ఉగ్రదాడి తర్వాత తొలిసారి మ్యాచ్ ఉ న్నందున సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అలాగే దీనిపై భిన్నమైన డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీనిపై కేంద్ర క్రీడా శాఖ మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కూడా మీడియా ప్రశ్నించింది. దీనికి ఆయన, ఆసియా క్రికెట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బోర్డులు నిర్వహించే టోర్నమెంట్లను బహిష్కరించలేమని అనురాగ్ ఠాకూర్ వివరించారు. "ఆసియా క్రికెట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బోర్డులు నిర్వహించే మల్టీనేషనల్ టోర్నమెంట్లలో మన మ్యాచుల్లో కచ్చితంగా పాల్గొనాలి. ఒకవేళ అలా ఆడకుండా తప్పుకుంటే, ఆ దేశాల జట్లను ఆ టోర్నీ నుంచి ఎలిమినేట్ చేస్తారు. అంతేకాదు మన ప్రత్యర్థి జట్టుకు పాయింట్లు ఇచ్చేస్తారు. అయితే టీమ్ఇండియా ఎట్టి పరిస్థితుల్లోనూ పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఆడదు. భారత్‌పై పాకిస్థాన్ ఉగ్రవాద దాడులు ఆపే వరకు టీమ్ఇండియా ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడకూడదని మేం ఎప్పుడో నిర్ణయం తీసుకున్నాం" అని ఠాకూర్ అన్నారు.కాగా, ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌లో యూఏఈపై భారీ విజయం సాధించిన యువ భారత్ జోష్‌మీదుంది. అభిషేక్ శర్మ, శుబ్‌మన్ గిల్, తిలక్ వర్మ, సంజు శాంసన్, సూర్య కుమార్, దూబే, రింకూ లాంటి ఆటగాళ్లతో టీమ్ఇండియా ఫుల్ స్ట్రాంగ్‌గా ఉంది. బుమ్రా, కుల్దీప్, అక్షర్, వరుణ్ లాంటి ప్లేయర్లతో బౌలింగ్ లైనప్ కూడా బలంగా ఉంది. అన్ని విభాగాల్లో భారత్ పటిష్ఠంగా ఉంది.భారత్-పాక్ చివరిసారిగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో దిగిన భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఛేజింగ్‌లో విరాట్ కోహ్లీ (100తి పరుగులు) సెంచరీతో అలరించగా, శ్రేయస్ అయ్యర్ (56 పరుగులు) రాణించాడు.





# బీసీసీఐ అధ్యక్షుడిగా ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ..?

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నూతన అధ్యక్షుడిగా ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ బాధ్యతలు చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడిగా ఉన్న రోజర్ బిన్నీ పదవి కాలం త్వరలో ముగియనుంది. దాంతో కొత్త అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియను బీసీసీఐ చేపట్టింది. మరో రెండు వారాల్లో బీసీసీఐ సర్వసభ్య సమావేశం జరగనుంది.ఈ సమావేశంలోనే ఎలాంటి ఎన్నిక లేకుండా ఏకగ్రీవంగా అధ్యక్షుడిని ఎన్నుకోవాలని బీసీసీఐ భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్స్ మద్దతు తెలిపేలా బీసీసీఐ చర్యలు చేపట్టింది. సెప్టెంబర్ 28న బీసీసీఐ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. బీసీసీఐ ప్రెసిడెంట్‌తో పాటు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులను భర్తీ చేయనుంది.సౌరవ్ గంగూలీ అనంతరం 2022లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రోజర్ బిన్నీ మూడేళ్ల పదవికాలం త్వరలో ముగియనుంది. ప్రస్తుతం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా ఉన్నారు.



బీసీసీఐ నయా అధ్యక్షుడి రేసులో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఉ న్నారని కూడా ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తలను సచిన్ కార్యాలయం ఖండించింది. బీసీసీఐలో ఏ పదవి చేపట్టేందుకు సచిన్ టెండూల్కర్ ఆసక్తి లేదని స్పష్టం చేసింది.అయితే బీసీసీఐ అధ్యక్షుడి రేసులో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా ఉన్నట్లు అర్థమవుతోంది. సెప్టెంబర్ 28న బీసీసీఐ నిర్వహించే వార్షిక సర్వసభ్య సమావేశంలో పంజాబ్ క్రికెట్ అసోసియేషన్(పీసీఏ) తమ ప్రతినిధిగా హర్భజన్ సింగ్‌ను నామినేట్ చేయడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. ప్రస్తుతం హర్భజన్ సింగ్ ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022లో భజ్జీని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభకు నామినేట్ చేసింది.ఒకవేళ హర్భజన్ సింగ్ బీసీసీఐ అధ్యక్షుడిగా ఎన్నికైతే.. సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ తర్వాత మరో వరల్డ్ కప్ విజేతకు ఈ అవకాశం వచ్చినట్లు అవుతుంది. హర్భజన్ సింగ్ టీమిండియా గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ గెలిచి జట్లలో సభ్యుడు.హర్భజన్ సింగ్‌తో పాటు బీసీసీఐ అధ్యక్షుడి రేసులో మాజీ క్రికెటర్, 63 ఏళ్ల కిరణ్ మోరె కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వెస్ట్ జోన్‌కు చెందిన వారికి ఈ సారి అధ్యక్షుడిగా అవకాశం దక్కనున్నట్లు ప్రచారం జరుగుతుంది. కిరణ్ మోరె సౌరాష్ట్రకు చెందిన మాజీ క్రికెటర్. రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఆయన సెలెక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించాడు. 2019లో యూఎస్ క్రికెట్‌కు తాత్కలిక కోచ్‌గా, డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు.

అయితే బీసీసీఐ అధ్యక్షుడి రేసులో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఉన్నట్లు వార్తలు వచ్చాయి. బోర్డు సభ్యులు కూడా సచిన్ టెండూల్కర్ పట్ల ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తలను సచిన్ టెండూల్కర్ కార్యాలయం ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొంది. బీసీసీఐలో ఏ పదవి చేపట్టేందుకు సచిన్ టెండూల్కర్ ఆసక్తిగా లేరని స్పష్టం చేసింది. ఈ మేరకు సచిన్ టెండూల్కర్‌కు చెందిన ఎస్ఆర్‌టీ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ గురువారం ఓ ప్రకటనను విడుదల చేసింది.'బీసీసీఐ అధ్యక్ష పదవి రేసులో సచిన్ టెండూల్కర్ ఉన్నారని, నామినేట్ అయ్యారని జరుగుతున్న ప్రచారం మా దృష్టికి వచ్చింది. అయితే ఇందులో ఏ మాత్రం నిజం లేదు. బీసీసీఐలోని ఏ పదవిపై సచిన్ టెండూల్కర్‌కు ఆసక్తి లేదు. నిరాధారమైన ఊహాగానాలకు ప్రాధాన్యత ఇవ్వద్దని అందర్నీ కోరుతున్నాం.'అని ఆ ప్రకటనలో పేర్కొంది.సెప్టెంబర్ 28న బీసీసీఐ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనుంది. బీసీసీఐ ప్రెసిడెంట్‌తో పాటు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులను భర్తీ చేయనుంది. సౌరవ్ గంగూలీ అనంతరం 2022లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రోజర్ బిన్నీ మూడేళ్ల పదవికాలం త్వరలో ముగియనుంది. ప్రస్తుతం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా ఉన్నారు. భారత క్రికెట్ ముఖచిత్రంగా ఎదిగిన సచిన్ టెండూల్కర్.. వరల్డ్ బెస్ట్ బ్యాటర్‌గా గుర్తింపు పొందారు. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో సచిన్ 200 టెస్ట్‌లు ఆడి 15921 పరుగులు చేశాడు. టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. 463 వన్డేల్లో 18426 పరుగులు చేసిన సచిన్.. ఒకే ఒక్క టీ20లో 10 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు సాధించిన ఏకైక బ్యాటర్‌గా కూడా రికార్డ్ అందుకున్నాడు. 2015-19 మధ్య బీసీసీఐ క్రికెట్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా సచిన్ సేవలందించాడు.




## ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిసారిగా భారీ ఎత్తున ఇసైజ్ఞాని ఇళయరాజా గారి మ్యూజికల్ లైవ్ కన్సర్ట్

### విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నవంబర్ 8న ఇసైజ్ఞాని ఇళయరాజా గారి మ్యూజికల్ లైవ్ కన్సర్ట్

ఇసైజ్ఞాని ఇళయరాజా సంగీత విభావరి (లైవ్ కన్సర్ట్) పెద్ద ఎత్తున మొదటిసారి ఆంధ్రప్రదేశ్ లో జరగనుంది. విజయవాడ ఎంజి రోడ్ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నవంబర్ 8వ తేదీ శనివారం నాడు కనీవినీ ఎరుగని రీతిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. విజయవాడలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ట్రెండ్ సెట్టర్స్ లైవ్ సుధాకర్ ఈ లైవ్ కన్సర్ట్ ను నిర్వహిస్తున్నారు.

ఈ సంగీత కచ్చేరికి సంబంధించిన పోస్టర్ ను ఇసైజ్ఞాని ఇళయరాజా తో పాటు, ఏపీ ఇండస్ట్రీస్ మినిస్టర్ టీజీ భరత్ విడుదల చేశారు. ఈవెంట్ కు సంబంధించిన టికెట్లను ఇప్పటికే బుక్ మై షో లో పొందుపరచగా మంచి రెస్పాన్స్ దక్కుతోంది. అత్యంత వేగంగా టికెట్లు అమ్ముడు అవుతున్నాయి. ఇంకా లిమిటెడ్ టికెట్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు కనీ విని ఎరుగని రీతిలో ఈ సంగీత విభావరి కార్యక్రమం కోసం గట్టి భద్రత, సకల సౌకర్యాలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రెండ్ సెట్టర్స్ సుధాకర్ గారు మాట్లాడుతూ.. "సినీ సంగీతానికి జీవనాడిగా ఉన్న ఇళయరాజా గారితో కలిసి ఈ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఇళయరాజా గారు మొదటిసారి ఆంధ్రప్రదేశ్లో నిర్వహిస్తున్న లైవ్ కన్సర్ట్ కావడంతో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నాం. ఈ ఈవెంట్ కు సంబంధించిన టిక్కెట్లను బుక్ మై షో యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. 80 మంది సభ్యుల బృందంతో ఇళయరాజా గారు ఈ లైవ్ కన్సర్ట్ కు హాజరవుతున్నారు. ఏపీలో ఇలాంటి మ్యూజికల్ కన్సర్ట్ ను ఇంత లార్జ్ స్కేల్ లో నిర్వహించడం ఇదే మొదటిసారి" అని చెప్పారు.

## "అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ" బయోపిక్ టైటిల్ హక్కులు మాకే సొంతం

### "ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ" మూవీ నిర్మాతపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం – వీఎన్ఆర్ ఫిలింస్




అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ బయోపిక్ టైటిల్ తో వీఎన్ఆర్ ఫిలింస్ సంస్థ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ప్రస్తుతం నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక జరుగుతోంది. అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ బయోపిక్ చిత్రానికి ఎ.ఆర్.బి. నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అచ్చర్ల రాజుబాబు దర్శకత్వం వహిస్తున్నారు.

అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ బయోపిక్ టైటిల్ హక్కులు తమకే సొంతమని, ఈ టైటిల్ ను ఫిలింఛాంబర్ లో రిజిస్టర్ చేయించామని వీఎన్ఆర్ ఫిలింస్ వెల్లడించింది. అయితే ఎలాంటి టైటిల్ రిజిస్ట్రేషన్ లేకుండా ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ టైటిల్ తో ఉషారాణి మూవీస్ బ్యానర్ లో వల్లూరి రాంబాబు నిర్మాతగా, రవి నారాయణ్ దర్శకుడిగా సినిమా రూపొందిస్తున్నారు.

ఈ విషయంపై వీఎన్ఆర్ ఫిలింస్ స్పందిస్తూ – అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ బయోపిక్ టైటిల్ ను మేము ఫిలింఛాంబర్ లో రిజిస్టర్ చేయించాం. అయితే ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ టైటిల్ తో ఉషారాణి మూవీస్ సినిమా రూపొందిస్తోంది. ఈ చిత్ర దర్శకుడు రవి నారాయణ్ మమ్మల్ని గతేడాది టైటిల్ ఇవ్వమని అడిగారు. మేము సినిమా చేస్తున్నాం కాబట్టి టైటిల్ ఇవ్వడం కుదరదు అని తేల్చిచెప్పాం. అయినా కూడా మా అనుమతి లేకుండానే ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ టైటిల్ తో సినిమా షూటింగ్ చేస్తున్నారు. మాకు చెందిన టైటిల్ తో మరే దర్శక నిర్మాత సినిమా రూపొందించినా చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. ఉషారాణి మూవీస్ పై చర్యలకు ఉపక్రమిస్తున్నాం. అని తెలిపింది

## మహావతార్‌లో డీలిటెడ్ సీన్స్ విడుదల

**చిన్న యానిమేటెడ్ సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది 'మహావతార్ నరసింహ'. ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి 50 రోజులైన సందర్భంగా నిర్మాణ సంస్థ డిలీటెడ్ సీన్ వీడియోను పంచుకుంది. 50 రోజులైనా ఇంకా 200కు పైగా థియేటర్‌లలో ఈ సినిమా ఆడుతోందని తెలిపింది. ఇప్పటి వరకూ 'మహావతార్ నరసింహ' రూ.300కోట్లు- వసూళ్లు చేసిన విషయం తెలిసిందే.**




## పేరెంట్స్‌తో అన్ని విషయాల్ని పంచుకునేలా పిల్లలకు స్వేచ్ఛను ఇవ్వాలి

### – 'అభయమ్ మసూమ్ సమ్మిట్' ఈవెంట్‌లో సుప్రిమ్ హీరో సాయి దుర్గ తేజ్

ప్రపంచ వ్యాప్తంగా 70 నగరాలు, వేల మంది యంగ్ ప్రొఫెషనల్స్ కలిసి కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII)లో భాగంగా యంగ్ ఇండియన్స్ (YI) ఆధ్వర్యంలో పిల్లలపై లైంగిక దాడికి వ్యతిరేక నినాదంతో 'అభయమ్ మసూమ్ సమ్మిట్' ఈవెంట్ శనివారం నాడు హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. భారత్ రైజింగ్, యంగ్ ఇండియన్స్, కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుప్రిమ్ హీరో శ్రీ సాయి దుర్గ తేజ్, మంత్రి శ్రీ సీతక్క, యంగ్ ఇండియన్స్ కో చైర్మన్ శ్రీ భవిన్ పాండ్య, యంగ్ ఇండియన్స్ నేషనల్ చైర్మన్ శ్రీ తరంగ్ ఖురానా, సీఐఐ తెలంగాణ చైర్మన్ శ్రీ శివ ప్రసాద్ రెడ్డి, శ్రీమతి జోత్స్న సింగ్ వంటి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సుప్రిమ్ హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ .. 'మన పిల్లల్ని మనమే కాపాడుకోవాలి. సోషల్ మీడియాలో పిల్లల మీద అబ్యూజ్ చేస్తున్నారు. అలాంటి కామెంట్లు చేస్తే కూడా లైక్స్ చేస్తున్నారు.. నవ్వుతున్నారు.. అవన్నీ చూస్తే నాకు చాలా బాధగా అనిపిస్తుంది. మనం ఇలాంటి సమాజాన్ని కోరుకుంటున్నామా? చిన్న పిల్లల మీద అలాంటి పిచ్చి కామెంట్లు చేయడం ఏంటి?. నేను ఆ టాపిక్ మీద ఎవరైనా మాట్లాడతారా? మీడియా స్పందిస్తుందా? అని చూశాను. కానీ ఎవ్వరూ రియాక్ట్ అవ్వలేదు. ఇక ఆ బాధ్యతను నేను తీసుకున్నాను. అందుకే నేను ఆ సమయంలో అలా రియాక్ట్ అయ్యాను. డార్క్ కామెడీ అంటూ పిచ్చి పిచ్చి కామెంట్లు చేస్తున్నారు. వాక్ స్వాతంత్ర్యం ఉంది.. కానీ ఎదుటి వాళ్లని బాధ పెట్టే వరకు ఉండకూడదు. 2015 లో థింక్ పీస్ అనే సంస్థతో పని చేశాను. అరకులో చైల్డ్ ఎడ్యుకేషన్ గురించి పోరాడాను. నేను అక్కడ స్కూల్ నిర్మించాను. తెలంగాణలో నేను కొంత మంది పిల్లల్ని కూడా దత్తత తీసుకున్నాను. పిల్లల చదువు, పోషణ ఇలా అన్నింటినీ చూసుకుంటాను. ఇప్పుడు పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ సమయాన్ని గడపడం లేదు.



ఇప్పుడంటే చాట్ జీటీపీ, ఏఐ అంటున్నారు.. కానీ నాకు మాత్రం మా అమ్మే ప్రపంచం. అమ్మ, మామయ్యలు, స్నేహితులు ఇలా అందరితో నేను సమయాన్ని ఎక్కువగా గడిపేవాడ్ని. పిల్లలతో పేరెంట్స్ ఎక్కువగా ఇంటరాక్ట్ అవ్వాలి. నేను నా సెకండ్ క్లాస్‌లోని లవ్ స్టోరీని మా అమ్మతో చెప్పాను. అలా చెప్పే స్వతంత్రాన్ని నాకు ఆమె ఇచ్చారు. పేరెంట్స్‌తో అన్ని విషయాల్ని పంచుకునేలా పిల్లలకు స్వేచ్ఛను ఇవ్వాలి. పిల్లలకు ప్రతీ విషయాన్ని ప్రేమతో చెప్పే ప్రయత్నం చేయాలి. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ విషయాల్ని స్కూల్లో టీచర్స్, ఇంట్లో పేరెంట్స్ చెప్పే ప్రయత్నం చేయాలి.

ప్రస్తుతం అందరూ బిజీగా మారిపోయారు. ఎప్పుడూ సోషల్ మీడియాలోనే ఉంటున్నారు. కనీసం వారంలో ఓ పూట అయినా మన ఫ్యామిలీతో కలిసి గడపాలి.. కలిసి మాట్లాడుకోవాలి. అందరికీ బాధ్యతల్ని నేర్పించాలి. సోషల్ మీడియాలో పిల్లలు ఏం చేస్తున్నారో పిల్లలకి తెలిసేలా చేయాలి. సోషల్ మీడియా ఐడీలు తల్లిదండ్రుల నంబర్లకు కనెక్ట్ చేయడమో లేదా ఆధార్ కార్డ్‌కి లింక్ చేయడమో ఏదో ఒకటి చేయాలి. క్వాలిటీ ఎడ్యుకేషన్ అనేది ప్రతీ చైల్డ్‌కి అందాలి. అరకులో నేను, నాతో పాటు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కలిసి స్కూల్ నిర్మించాం. నేను నా సినిమాలో టీజింగ్ సాంగ్స్‌ని ఆపేశాను. 'విన్నర్' మూవీ తరువాత అలాంటి పాటలు కూడా చేయలేదు. ప్రేమిస్తే పొగడాలి కానీ అలా టీజింగ్ చేయకూడదు కదా? అని స్వతాహాగా నిర్ణయం తీసుకున్నాను. తల్లిదండ్రులు ఎక్కువగా పిల్లలతో సమయం గడిపే ప్రయత్నం చేయాలి. సోషల్ మీడియాలో కాకుండా రియల్ వర్ల్డ్‌లో బతకాలని చెప్పాలి. ఫ్యాన్స్ మా మీద ఇష్టంతోనో, ద్వేషంతోనో సోషల్ మీడియాలో రకరకాల కామెంట్లు చేస్తుంటారు. మేమంటే పెద్ద అయ్యాం కాబట్టి అలాంటి నెగెటివ్ కామెంట్లను పట్టించుకోం. కానీ పిల్లలు అలాంటి కామెంట్లను చూస్తే ప్రభావితం చెందుతుంటారు. అందుకే పిల్లల్ని అలాంటి వాటికి దూరంగా ఉంచాలి. అందుకే పిల్లల ఐడీలను పేరెంట్స్ నంబర్లకు, ఆధార్ కార్డ్‌లకి లింక్ చేయాలి. నా పెళ్లి గురించి మీడియాలో ఊహాగానాల్ని ప్రచారం చేయకండి. నా పెళ్లిని నేనే అనౌన్స్ చేస్తాను (నవ్వుతూ)' అని అన్నారు.

## ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు సెప్టెంబర్ 19 న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్

రాజాకృష్ణ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు'. తెలుగులోనే అంటున్నారు. గివ్ అప్ చేయకుండా ప్రయత్నిస్తే ఒక మనిషి ఏం చేయగలడో సెప్టెంబర్ 19న థియేటర్లో



కాదు ప్రపంచ సినిమా చరిత్రలోనే ఎవరు చేయని విధంగా ఒకే షాట్లో సినిమా మొత్తాన్ని తెరకెక్కించి అందరిని ఆశ్చర్యశకితులను చేశాడు ప్రొడ్యూసర్, డైరెక్టర్, హీరో సూపర్ రాజా. ఈ రోజు సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హీరో సూపర్ రాజా మాట్లాడుతూ.. క్రియేటివిటీనే బ్యాగ్రౌండ్, కసినే బలం ఈ రెండు ఆయుధాలతో సినిమా పరిశ్రమలో అద్భుతాలు చేయొచ్చు చూస్తారు అన్నారు. సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం తన పేరెంట్స్ అని చెప్పారు. అలాగే ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చిందని తెలిపారు. ఎన్నో రోజులు చీకట్లో ఉండి వెలుగు కోసం ప్రయత్నం చేశాను. ఈ ప్రయత్నం ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపుతుందని చెప్పారు. తనను నమ్మి డబ్బులు పెట్టిన తన పేరెంట్స్ అండ్ అన్నయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆయను నమ్మి నటించిన నటీనటులకు, డిస్ట్రిబ్యూట్ చేస్తున్న మైత్రీ వాళ్లకు, ఈవెంట్ చీఫ్ గెస్ట్ గా వచ్చిన అభిమానులకు స్పెషల్ థ్యాంక్స్ చెప్పారు.

ఈ సినిమాలో నటించడం చాలా స్పెషల్ ఫీల్ అవుతున్నట్లు హీరోయిన్ చందన పాలంకి తెలిపారు. మొదట సినిమా గురించి చెప్పినప్పుడు ఒకే షాట్ లో ఎలా తీస్తారు అనే భయం ఉండేది కానీ తరువాత సూపర్ రాజా కాన్ఫిడెన్స్ చూసిన తరువాత ఆ భయం పోయిందని, కేవలం సూపర్ రాజాను నమ్మి తన పాత్ర చేసినట్లు చెప్పారు. అలాగే సూపర్ రాజా చాలా స్పాంటేనియస్ యాక్టర్ అని చెప్పారు. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుందని సెప్టెంబర్ 19న థియేటర్లో అందరూ చూడాలని చెప్పారు.

ఇలాంటి సినిమా ఎప్పుడు చూసి ఉండరు, ఇలాంటి ఈవెంట్ కూడా ఎప్పుడు జరిగి ఉండదు అని వంశీ గోనె అన్నారు. ఫస్ట్ రోజు నుంచి ఏ విజన్ తో ఉన్నారో, ఎంత ఎనర్జీతో ఉన్నారో సూపర్ రాజా ఇప్పటి వరకు అదే ఎనర్జీ తో ఉన్నారు. 1400 డైలాగ్స్ 100 మినట్స్ చెప్పడం అంటే మాములు విషయం కాదు. దాని కోసం చాలా కష్టపడ్డామన్నారు. దాదాపు రెండు సంవత్సరాలు సినిమా కోసం కష్టపడ్డామని వంశి చెప్పారు. సినిమా కోసం వందల సార్లు ప్రాక్టీస్ చేశామన్నారు. ఈ సినిమా తనకు ఎంతో స్పెషల్ అని చెప్పారు. కచ్చితంగా సినిమాను థియేటర్లో చూడాలని కోరారు.

మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశీధర్ మాట్లాడుతూ.. సూపర్ రాజా గురించి సోషల్ మీడియాలో తెలుసుకొని ఆయనతో మాట్లాడాను. ఆయనతో మాట్లాడినప్పుడు చాలా ఎనర్జీగా, చాలా పాజిటీవ్ గా మాట్లాడారు అని చెప్పారు. సూపర్ రాజా ఎంతో మంది యువతకు ఇన్స్పిరేషన్ అవుతారని చెప్పారు. జీవితంతో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకోని నిలబడ్డారు కాబట్టే ఈ రోజు ఇంతమంది అభిమానాన్ని చురొగొన్నారు అని చెప్పారు. సినిమా చూడడానికి ముందే సూపర్ రాజాకు సపోర్ట్ చేయాలని డిసైడ్ అయ్యాము. తరువాత సినిమా చూశాక షాక్ అయ్యాను అని శశీధర్ చెప్పారు. సింగిల్ టేక్ లో ఈ సినిమా ఎలా చేశారు అనే ఆశ్చర్యం వేసింది అన్నారు. సూపర్ రాజా ఎఫర్ట్ కి, ఆయన క్రియేటివిటీకి హ్యాండ్సప్ చెప్పారు. అలాగే మంచి కంటెంట్ ను మైత్రీ నవీన్, రవి, విశ్వప్రసాద్ ఎప్పుడూ ప్రొత్సహిస్తారని చెప్పారు. ఇంత కష్టపడి సూపర్ రాజా తెరకెక్కించిన ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు విపరీతంగా నచ్చుతుందని చెప్పారు. అందరూ సెప్టెంబర్ 19న థియేటర్లో సినిమా చూడాలని కోరారు.

చిత్రం : ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు
బ్యానర్ : రాజా కృష్ణ ప్రొడక్షన్స్
నటీనటులు: సూపర్ రాజా, వంశీ గోనె, చందన పాలంకి, రమ్య ప్రియ, తదితరులు
దర్శకుడు: సూపర్ రాజా
నిర్మాత: సూపర్ రాజా
మ్యూజిక్ డైరెక్టర్: సిద్దార్థ్ శివదాసని, సబు వర్గీస్

## రెండో బేబీ కోసం ప్లాన్ చేస్తున్నాం

టాలీవుడ్‌లో రామ్‌చరణ్–ఉపాసన దంపతులు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటారు. మొదట్లో ఉపాసన పై విమర్శలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ ఏడాది వీరిద్దరూ మెగా అభిమానులకు శుభవార్త అందించారు. పెళ్ళైన 11 ఏళ్ల తర్వాత ఉపాసన తల్లిగా మారారు. వీరికి పాప పుట్టగా, ఆ చిన్నారికి క్లీంకారా అని పేరు పెట్టారు. పాప పుట్టిన తర్వాత మెగా కుటుంబంలో ఆనందం అంబరాన్ని తాకింది.



అయితే ఇప్పటి వరకు ఆ చిన్నారిని ప్రపంచానికి చూపించలేదు. అందుకే అభిమానులు కూడా ఆమెను చూడడానికి ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉపాసన మాట్లాడుతూ.. రెండో సంతానం పై స్పందించారు.. మొదటి బిడ్డ విషయంలో ఆలస్యం చేశాం. నేను పదేళ్ల తర్వాత తల్లిని అయ్యాను. ఆ సమయంలో విమర్శలు, ఒత్తిడి ఎదురైనా పట్టించుకోలేదు. కానీ రెండో బిడ్డ విషయంలో అలాంటి తప్పు చేయదలచుకోవడం లేదు. సెకండ్ చైల్డ్ కోసం నేను సిద్ధంగా ఉన్నాను అని చెప్పింది. అంతే కాదు రామ్‌చరణ్–ఉపాసన దంపతులు కుటుంబ విషయాలతో పాటు– వ్యాపార రంగంలో కూడా ముందుకు సాగుతున్నారు. నిర్మాతగా ఇప్పటికే విజయాలు అందుకున్న రామ్‌చరణ్, ఇప్పుడు థియేటర్ బిజినెస్లోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ మల్టీప్లెక్స్‌ను నిర్మించే ప్రాజెక్ట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ నిర్వహణ బాధ్యతలను ఉపాసన తీసుకోబోతున్నట్లు– తెలుస్తోంది. అపోలో గ్రూప్స్‌తో కలిసి పలు

## రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 కోసం సాంగ్ రికార్డ్ చేసిన నేషనల్ అవార్డు విన్నర్ దిల్‌జిత్

డైరెక్టర్–హీరో రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 మ్యూజిక్ ఆల్బమ్ కోసం నేషనల్ అవార్డ్ విన్నర్ యాక్టర్



సింగర్ దిల్జిత్ దోసాంజ్ చేతులు కలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్టర్ షేర్ చేశారు. "బిగ్ బ్రదర్ రిషబ్ శెట్టి – మాస్టర్ పీస్ కాంతారను రూపొందించినందుకు సెల్యూట్. ఈ సినిమాతో నాకు వ్యక్తిగత అనుబంధం వుంది. వరాహ రూపం పాట థియేటర్లలో చూసినప్పుడు, ఆనందంతో ఏడ్చాను. అజనీష్ లోక్‌నాథ్‌కు కృతజ్ఞతలు. ఒక రోజులోనే తన నుంచి చాలా నేర్చుకున్నాను. దిల్జిత్ దోసాంజ్, రిషబ్ శెట్టి పవర్ ఫుల్ కొలాబరేషన్, హోంబాలే ఫిల్మ్స్ నిర్మించిన మోస్ట్ ఎవైటెడ్ కాంతారా చాప్టర్ 1పై అంచనాలు మరింతగా పెంచింది.కాంతారా చాప్టర్ 1 విజువల్ విజువల్ వండర్ గా ఉండబోతోంది. సినిమాటోగ్రఫీని అర్వింద్ ఎస్. కాశ్యప్ అందిస్తుండగా, ఫస్ట్ పార్ట్ లో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన బి. అజనీష్ లోక్నాథ్ మ్యూజిక్ ఇస్తున్నారు. హోంబాలే ఫిలిమ్స్ విజయ్ కిరగందూర్ నెక్స్ట్ లెవల్ లో నిర్మిస్తున్నారు. కాంతారా చాప్టర్ 1 కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ లో అక్టోబర్ 2, 2025న గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

## యువ సామ్రాట్ నాగ చైతన్య చేతుల మీదుగా గుండెలను హత్తుకునే 'బ్యూటీ' ట్రైలర్ విడుదల

ఓ మంచి ప్రేమ కథను, అంతకు మించిన కుటుంబ విలువలు, ఫాదర్ డాటర్ రిలేషన్, ఎమోషనల్ కంటెంట్ తో వస్తున్న చిత్రం 'బ్యూటీ'. జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా 'బ్యూటీ' సినిమాని నిర్మించారు. అలాంటి 'బ్యూటీ' చిత్రం నుంచి ఇప్పటికే వదిలిన గ్లింప్స్, మోషన్ పోస్టర్, పాటలు, టీజర్ ఇలా అన్నీ హైలెట్ అయ్యాయి. సెప్టెంబర్ 19న మూవీని విడుదల చేస్తున్న క్రమంలో తాజాగా ట్రైలర్ విడుదల చేసి అంచనాలు పెంచేశారు. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన ఈ మూవీని విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ నిర్మించారు. ఇక ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్.



వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు.
విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా యువ సామ్రాట్ నాగ చైతన్య తాజాగా బ్యూటీ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ట్రైలర్ విడుదల చేసిన అనంతరం చిత్ర యూనిట్ కి ఆల్ ది బెస్ట్ తెలిపారు. నాగ చైతన్య రిలీజ్ చేసిన ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకుల మనసుని హత్తుకుంటుంది.
'ఎప్పుడైనా నేను నిన్ను కొప్పడితే నన్ను అలా వదిలి పెట్టి వెళ్ళకు'.., 'నిన్ను వదిలేసి వెళ్ళడం అంటే.. నా ఊపిరి వదిలేయడమే కన్నా' అంటూ హీరో హీరోయిన్లు చెప్పే డైలాగ్ తో ట్రైలర్ ఓపెన్ చేశారు. స్కూటీ కొనిస్తాను అని తండ్రి మాట ఇవ్వడం, మిడిల్ క్లాస్ ఫాదర్ ఎమోషన్స్, 'క్యాబ్ డ్రైవర్ అయితే క్యాబ్ డ్రైవర్ లా ఉండాలి గానీ కలెక్టర్ లా ప్రామిస్ చేయొద్దు' అనే డైలాగ్ ప్రతీ ఒక్కరిని కదిలించేలా ఉంది. ఈ ట్రైలర్ లోని డైలాగ్స్, హీరో హీరోయిన్ల లవ్ ట్రాక్, ఫాదర్ డాటర్ ఎమోషన్, మిడిల్ క్లాస్ కష్టాలు ఇలా అన్నీ కూడా ఆకట్టుకున్నాయి. ఇక మ్యూజిక్, ఆర్ ఆర్, విజువల్స్ అయితే టాప్ నాచ్ గా ఉన్నాయి. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి, నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు నటించారు.
ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా, ఆర్ట్ డైరెక్టర్ గా బేబీ సురేష్ భీమగాని, ఎడిటర్ గా ఎస్‌బి ఉద్ధవ్ పని చేశారు. ఈ సినిమాకు బి.ఎస్.రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక సెప్టెంబర్ 19న ఈ మూవీని గ్రాండ్‌గా

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756